




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 102 | కర్నూలు | మంగళవారం 06 మే 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# ప్రధాని మోదీతో రక్షణ శాఖ కార్యదర్శి భేటీ.. ఎందుకంటే..



న్యూఢిల్లీ, మే 05(శ్రీచక్ర) : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలాంటి వేళ.. ప్రధాని మోదీతో రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సోమవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఆదివారం ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌తో.. అంతకు రోజు..అంటే శనివారం నావల్ చీఫ్ స్టాఫ్ దినేష్ కే త్రిపాఠితో ప్రధాని మోదీ వరుసగా సమావేశమయ్యారు. గత వారం ప్రధానితో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది భేటీ అయ్యారు. ఇలా వరుసగా త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ భేటీ కావడం.. తాజాగా రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సైతం సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకొంది.

పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో గత మంగళవారం ఉన్నత స్థాయి అధికార ులతో ప్రధాని మోదీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. అదీకాక పాక్‌పై భారత్ తీవ్ర ఆంక్షలు విధించింది. గతంలో పాక్‌తో చేసుకున్న సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. అలాగే భారత్ గగన తలంలో పాక్ విమానాల రాకపోకలను సైతం నిషేధించింది. అదే విధంగా దిగుమతులను సైతం భారత్ నిషేధించింది. పాకిస్థాన్‌ను పూర్తిగా అష్టదిగ్బంధం చేసేందుకు ఎన్ని ప్రయత్నాలు చేయాలో.. వాటన్నింటిని చేసేందుకు భారత్ ఆ దిశగా అడుగులు వేస్తోంది. పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ హస్తం ఉందనేందుకు కీలక సాక్ష్యాలను భారత్ సంపాదించింది. వీటిని ప్రపంచ దేశాల ముందు ఉంచింది. ప్రపంచద ేశాల నుంచి మద్దతు లభిస్తోంది.

# వరుస సమీక్షలతో సీఎం చంద్రబాబు బిజీ బిజీ




అమరావతి: (శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్ర సచివాలయంలో వివిధ పనుల నిమిత్తం సీఎం చంద్రబాబు బిజీ బిజీగా ఉండనున్నారు. ఉదయం 11:30 గంటలకు పథకాల అమలు తీరు, ఆర్టీజీఎస్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష చేయనున్నారు. మధ్యాహ్నం 2:30గంటలకు పర్యాటక శాఖ అధికారులతో పలు అంశాలపై సీఎం చంద్రబాబు మాట్లాడనున్నారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కూడా పాల్గొనే అవకాశం ఉంది. ఈ మేరకు ఆయా శాఖల అధికారులతో అభివృద్ధి పనుల గురించి సీఎం చంద్రబాబు చర్చించనున్నారు. వివిధ పనులపై అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేయనున్నారు. అలాగే.. ఈరోజు (మే5)వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు సీఎం చంద్రబాబును ప్రధానమంత్రి ఏపీ పర్యటన కోసం ఏర్పడ్డ మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు కలవనున్నారు. ప్రధాని పర్యటన విజయవంతం చేసినందుకు మంత్రి వర్గ ఉప సంఘంతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాజధానిపై మరింత వేగంగా ముందుకు వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం చంద్రబాబు చర్చించే అవకాశం ఉంది. ఇప్పటికే అమరావతికి సబంధించిన పనులపై వరుసగా సీఎం చంద్రబాబు సమీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తిచేసేలా వడివడిగా చర్యలు తీసుకుంటున్నారు. ఈక్రమంలోనే మంత్రి నారాయణకు కీలక బాధ్యతలు అప్పగించారు. అమరావతి పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని, త్వరగా పూర్తి చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తిచేసి తీరుతామని మంత్రి నారాయణ తెలిపారు. ఆంధ్రజ్యోతితో మంత్రి నారాయణ మాట్లాడారు. అమరావతిని ఎకానమీ సిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. అమరావతి నిర్మాణంలో ప్రజలు కట్టే ట్యాక్సుల డబ్బుల్లో ఒక్క రూపాయి కూడా ఉండదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అమరావతి పునఃనిర్మాణ ప్రారంభ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలి వచ్చారని మంత్రి నారాయణ అన్నారు. అందరూ క్రమశిక్షణగా ఉన్నారని చెప్పారు. అంతమంది ప్రజలతో భారీ సభను తానెప్పుడూ చూడలేదని అన్నారు. ఈ సభను చూసి కొందరు వైసీపీ నేతలు తట్టుకోలేక తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలు అమరావతిపై లేనిపోని ఆరోపణలు, విషప్రచారాలు చేస్తున్నారని మంత్రి నారాయణ విమర్శలు చేశారు.

# రాయలసీమ గడ్డ...నా అడ్డా

### మా జోలికి వస్తూ ఊరుకునేది లేదు

### పుల అభివృద్ధి పనులు చేపట్టిన బాలకృష్ణ



శ్రీ సత్యసాయి జిల్లా,మే5((శ్రీచక్ర) రాయలసీమ గడ్డ తన అడ్డా అని వైసీపీ నేతలకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ వైసీపీ నేతలను బాలకృష్ణ హెచ్చరించారు. సోమవారం హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు హిందూపురం అంటే రెండో పుట్టినిల్లుగా భావించేవారని నందమూరి బాలకృష్ణ అన్నారు. టీడీపీ అంటే ఒక జవాబుదారి పార్టీగా పేరుగాంచిందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు ఒక విజనరీ ఉన్న లీడర్ అని కొనియాడారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో పనులు చేయించానని గుర్తుచేశారు. హిందూపురంలో శాశ్వత తాగునీటి పథకానికి రూ. 136 కోట్ల నివేదికలు సిద్ధం చేశామని అన్నారు. మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని తెలిపారు.

# పెన్షన్ల పంపిణీలో అన్ని జాగ్రత్తలు: మంత్రి

అమరావతి,మే(శ్రీచక్ర) : పింఛను పంపిణీలో అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు- ఏపీ సమాచారశాఖ మంత్రి పార్థసారథి తెలిపారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా పింఛను అందించే బాధ్యత అధికారులదేనని చెప్పారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల పంపిణీలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. అకాల వర్షాలు, పంట నష్టంపై సీఎం సమీక్ష నిర్వహించారని, కొన్ని చోట్ల ధాన్యం తడిసినట్లు- కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఏ రైతూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ధాన్యం ఎలా ఉన్నా ప్రభుత్వమే వాటిని కొనుగోలు చేస్తుంది. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని పార్థసారథి తెలిపారు.

# తమిళనాడు మత్స్యకారులకు రక్షణ ఇవ్వాలి

### ఇరు దేశాలు ఈ సమస్యపై పరస్పరం చర్చించాలి

### ఎక్స్‌లో పోస్ట్ చేసిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



అమరావతి,మే5(శ్రీచక్ర) భారత మత్స్యకారుల విషయంలో శ్రీలంక ఉదారంగా ఉండాలని, సమస్యలు ఉంటే ఇరు దేశాలు కలిసి చర్చించాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇటీవల బంగాళాఖాతంలో జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడుకు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరమని భావిస్తున్నట్లు- డిప్యూటీ- సీఎం అన్నారు. ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. నాగపట్నం జిల్లాకు చెందిన ఈ మత్స్యకారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకోవడం బాధాకరం, భారతదేశం.. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా, పునరావృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నానని పోస్టు చేశారు. కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది. కేవలం ఆర్కిటెక్చర్, కాంక్రీట్ జంగిల్‌లా కాకుండా... జవాబుదారీతనానికి, న్యాయానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీ కలిసి అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతారు. మన యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా... అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు, జగన్ హయాంలో వారు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావిస్తూ ఉద్వేగంగా ప్రసంగించారు. అప్పట్లో దివి సీమ తుఫాను వచ్చి అందరి ఆశలు తుడిచిపెట్టినట్లు-... గత ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టింది. అమరావతి అంటే పరదాలు, సెక్షన్ 30, సెక్షన్ 144 మాత్రమే గుర్తుకు వచ్చేలా చేసింది. రాజధాని కోసం 34వేల ఎకరాలు ఇచ్చిన 29వేల పైచిలుకు రైతులు గత ఐదేళ్లు నలిగిపోయారు. రోడ్ల మీదకు వచ్చారు. ముళ్ల కంచెల మధ్య కూర్చున్నారు. లాఠీ దెబ్బలు తిన్నారు. కేసులు ఎదుర్కొన్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి సమయంలో... తమ కన్నీళ్లు తుడిచే వారు ఉన్నారా... మా కష్టాలు ప్రధాని మోదీకి తెలుస్తాయా అని నన్ను అప్పట్లో అడిగారు. మోదీకి తెలియకుండా ఏదీ ఉండదు... అమరావతే శాశ్వత రాజధానిగా ఉ ంటు-ందని ఆనాడే మాట ఇచ్చాం. గత ప్రభుత్వం ఈ త్యాగాన్ని అవమానించిందని పవన్ కళ్యాణ్ అన్నారు.

# ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థ ఏపీ ప్రభుత్వం ఒప్పందం

### ఎలకట్రానిక్స్, ఎనర్జీ రంగాల్లో యువతకు ఉపాధి

### ఐటిశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి

అమరావతి,మే5(శ్రీచక్ర) : ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంఅని ఐటిశాఖ మంతరి లోకేశ్ అన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో 9వేల మంది యువతకు ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ శిక్షణ ఇస్తుంది. శిక్షణా పరికరాలు, వినియోగ వస్తువులు, డిజిటల్ సామగ్రి కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ సుమారు రూ.5 కోట్లు- ఖర్చుచేయనుంది. మంగళగిరిలో రూ.15 కోట్లతో ఎలక్ట్రిక్ సెంటర్ ఏర్పాటు-కు ష్నైడర్ అంగీకారం తెలిపింది. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు




పెంచడమే లక్ష్యంగా విద్య, ఐటీ-, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందుపుచ్చుకునేందుకు ప్రతిభావంతులైన బృందాలను తయారు చేయడమే ఈ ఒప్పందం లక్ష్యం. దీని ప్రకారం ప్రభుత్వ ఐటీఐలు, పాలి-టె-క్నిక్ కళాశాలలు, ఎన్ఏసీ శిక్షణా కేంద్రాల్లో 20 అధునాతన -ట్రైనింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించండి

### రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి

### వైకాపా శ్రేణులకు జగన్ సూచన

అమరావతి,మే5(శ్రీచక్ర) :రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి.. చేతికి వచ్చిన ఎన్నో పంటలు దెబ్బతినడంతో.. రైతులు గగ్గోలు పెడుతున్నారు.. ఈ క్రమంలో రీజినల్ కో-ఆర్డినేటర్లు, పార్టీ ముఖ్య నేతలతో భారీ వర్షాలపై మాజీ సీఎం వైఎస్ జగన్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు.. అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోవడంతో పాటు అనేక ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించాలని స్పష్టం చేశారు..ఇక, రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వైసీపీ నేతలకు సూచించారు. కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి. వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కల్లాల్లో పొలాల్లో రైతుల వద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపించిందని విమర్శించారు.. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది . ఖరీఫ్‌లో ప్రతికూల వాతావరణం, కనీస మద్దతు ధరలు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రబీ సీజన్‌లో కూడా కష్టాలు పడుతున్నారని తెలిపారు.. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు



# సంపాదకీయం

## వేలకు రానున్న బంగారం

ఇటీవల కాలంలో ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా తగ్గుతున్నాయి. బంగారం ధరలు భారీగా తగ్గడం లేదా పెరగడం అనేది అంతర్జాతీయ మార్కెట్ల పై ఆధారపడి ఉంటుంది సాధారణంగా స్టాక్ మార్కెట్లు పతనం అయినప్పుడు, బంగారం ధర పెరుగుతుంది. అదే సమయంలో స్టాక్ మార్కెట్ మళ్లీ లాభాల బాట పట్టినప్పుడు బంగారం ధర తగ్గుతుంది ఈ రెండింటికి దగ్గర సంబంధం ఉందిప్రపంచ మార్కెట్లో గత 10 రోజుల్లో బంగారం ఔన్సుకు 300 డాలర్ల వరకు తగ్గింది. అంటే ఔన్సుకు 3500 డాలర్ల నుంచి నుండి 3200 డాలర్లకు పడిపోయింది. బంగారం ధర తగ్గడానికి అమెరికా, చైనా ప్రధాన కారణాలుగా ఉన్నాయి. కార్మిక దినోత్సవం కారణంగా చైనాలో మే 5 వరకు సెలవులు ఉన్నాయి. దీని కారణంగా డిమాండ్ పడిపోయింది. దీంతో పాటు, అమెరికాలో సంతృప్తికరమైన ఉపాధి గణాంకాలు, అమెరికా-చైనా సుంకాల యుద్ధంలో సడలింపు సంకేతాలు, త్వరలో కొత్త ఒప్పందం కుదుర్చుకుంటుందనే ఆశల నేపథ్యంలో బంగారం ధరలను తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. అయితే భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి సంకేతాలు కనిపిస్తున్నాయని, అందువల్ల పెద్ద క్షీణతకు అవకాశం లేదని మరికొంత మంది చెబుతున్నారు. బంగారం ధరలు తగ్గడానికి అనేక ప్రధాన కారణాలు ఉన్నాయి. ప్రపంచ వాణిజ్య చర్చలపై మార్కెట్ సెంటిమెంట్ మెరుగుపడటంతో ఈ వారం బంగారం ధరలు తగ్గాయి. భారతదేశం, జపాన్, దక్షిణ కొరియా, చైనాలతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తారు. చైనాకు సంబంధించిన సోషల్ మీడియా పోస్టులు అమెరికా సుంకాలపై చర్చలను తిరిగి ప్రారంభించిందని పేర్కొన్నాయి. ఇది కాకుండా చైనాలో సెలవుల వల్ల కూడా బంగారం ధరలు తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. చైనాలో కార్మిక దినోత్సవ సెలవుల కారణంగా మే 1 నుంచి 5 వరకు మార్కెట్ మూసిశారు. ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం వినియోగించే దేశం చైనా కాబట్టి ఈ కాలంలో డిమాండ్ తగ్గింది. అమెరికాలో ఉపాధి నివేదిక కూడా బంగారం ధరలపై ప్రభావం చూపింది. ఏప్రిల్‌లో అమెరికాలో 1.77 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించారని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ వారం బంగారం క్షీణత వార్తల్లో నిలిచినప్పటికీ బంగారానికి దీర్ఘకాలిక మద్దతు బాగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. దానిని బలపరిచే అనేక అంశాలు ఉన్నాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నేపథ్యంలో బంగారం ధరలు ఇంక తగ్గవని కొంత మంది నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారంలో పెట్టేందుకు ఎక్కువగా ఇష్టపడతారు. గతేడాది ఏప్రిల్ నెలలో 10గ్రాముల 24క్యారట్ల గోల్డ్ రేటు రూ.75వేలుగా ఉంది. అప్పటి నుంచి దాదాపు 25శాతం వరకు గోల్డ్ రేటు పెరిగింది. 2025 ప్రారంభంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టగానే చైనా సహా ప్రపంచ దేశాలు అన్నింటిపైన సుంకాలు పెంచేశారు. వాణిజ్య యుద్ధం కారణంగా బంగారం ధరలు రికార్డు స్థాయిలను నమోదు చేశాయి. ప్రస్తుతం గోల్డ్ రేటు క్రమంగా తగ్గుతుంది.ఏంజెల్ వన్‌లో కమోడిటీస్, కరెన్సీల చీఫ్ టెక్నికల్ రీసెర్చ్ అనలిస్ట్ తేజస్ అనిల్ షిగ్రేకర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి. దక్షిణ కొరియా, జపాన్, భారతదేశంతో సంభావ్య వాణిజ్య ఒప్పందాల గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచనలతోపాటు.. చైనా, అమెరికా మధ్య ట్రేడ్ వార్ ఉధృతి కూడా కాస్త తగ్గుముఖం పట్టింది. దీంతో బంగారం ధరలు తగ్గుదలకు కారణం అవుతున్నాయని తెలిపారు.నిర్మల్ బ్యాంగ్ కమోడిటీస్ రీసెర్చ్ హెడ్ కునాల్ షా మాట్లాడుతూ.. రాబోయే మూడు నుంచి నాలుగు నెలల్లో అంతర్జాతీయంగా బంగారం ధర ఔన్సుకు 3,000 డాలర్ల లేదా 2,950 డాలర్లకు చేరుకుంటుంది. భారత్ లో 10గ్రాముల 24క్యారట్ల గోల్డ్ రేటు రూ. 88,000 దిగువకు పడిపోతుందని ఆయన అంచనా వేశారు. ఇదే అభిప్రాయాన్ని ఏంజెల్ వన్ కు చెందిన అనిల్ షిగ్రేకర్ వ్యక్తం చేశారు. వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం వల్ల బంగారంపై ఇన్వెస్టర్ల పెట్టుబడి తగ్గుతుందని, తద్వారా రాబోయే కొద్దికాలంలో గోల్డ్ రేటు మరింత తగ్గుతుందని అంచనా వేశారు .బంగారాన్ని సేఫ్ ఇన్వెస్ట్మెంట్ అని పిలుస్తారు. ఇందులో పెట్టుబడి పెట్టడం ద్వారా బంగారానికి డిమాండ్ ఏర్పడి ధరలు భారీగా పెరుగుతాయి. నుంచి తొలగించి స్టాక్ మార్కెట్లో పెడతారు.

# ఎన్టీఆర్ కు భారతరత్న...

విజయవాడ, మే 5,నందమూరి తారక రామారావుఅ పేరే ఒక ప్రభంజనం. ఆ పేరులో ఉంటుంది ఓ వైబ్రేషన్. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన రికార్డ్ ఆయనకే సొంతం. తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశ దిశలా వ్యాపింపజేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్. పేద, బడుగు వర్గాల కోసం ఎన్టీఆర్ కృషి చేశారు. వెండితెరపై భగవంతుడిగా సాక్షాత్కారం ఇచ్చారు ఎన్టీఆర్. ఎన్నెన్నో పౌరాణిక పాత్రలతో మెప్పించారు. సినీ రంగంలో ఉంటూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవారు. రాజకీయాల్లోకి వచ్చి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. అటువంటి మహోన్నత శిఖరానికి సరైన గుర్తింపు లభించలేదు. భారతరత్న పురస్కారం అందని ద్రాక్షగా ఉంది. అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ విషయంలో సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో నిన్ననే అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవ సభలో ఎన్టీఆర్ ను స్మరించుకున్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. దీంతో ఎన్టీఆర్ కు భారతరత్న పురస్కారం ఇవ్వాలన్న విన్నపం మరోసారి తెరపైకి వచ్చింది.నందమూరి తారక రామారావు చనిపోయి 29 సంవత్సరాలు అవుతోంది. ఆయన తెలుగు ప్రజల మదిలో చిరస్థాయిగా ఉన్నారు. కానీ ఇంతవరకు ఆయనకు అత్యున్నత పురస్కారం భారతరత్న అందివ్వలేదు. ఎన్టీఆర్కు భారతరత్న ఇవ్వాలని చాలా రోజులుగా డిమాండ్లు, విజ్ఞప్తులు వినిపిస్తున్నాయి. టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నుంచి సాధారణ వ్యక్తుల వరకు అందరూ అదే డిమాండ్ వినిపిస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో చేసిన తప్పులను సరిదిద్దుతామని పదేపదే నరేంద్ర మోడీ చెప్పుకొస్తున్నారు. కానీ ఎన్టీఆర్ విషయంలో మాత్రం ఆలోచించడం లేదు. ప్రతి రిపబ్లిక్ డేకు ముందు ఎన్టీఆర్ భారతరత్న ఇస్తారని తెలుగువారు ఎదురుచూడడం.. తరువాత నిరాశలో మునిగిపోవడం జరుగుతోంది. ప్రస్తుతం ఎన్డీఏలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉండడం.. కేంద్ర పెద్దలు సైతం సానుకూలంగా ఉండడంతో వచ్చే ఏడాదికైనా ఎన్టీఆర్ కు భారతరత్న ప్రకటించాలని ఏపీ ప్రజలు కోరుతున్నారు.పొరుగున ఉన్న తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంజీఆర్ కుమరణానంతరం భారతరత్న పురస్కారం దక్కింది. కానీ ఎన్టీఆర్ విషయంలో మాత్రం అన్యాయం జరుగుతూనే ఉంది. దీనికి కారణాలు లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించారు నందమూరి తారక రామారావు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఏలుబడి ఉన్న క్రమంలో ప్రాంతీయ పార్టీలకు దిక్సూచిగా నిలిచారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఎన్టీఆర్ అంటే విపరీతమైన కోపం. అయితే ఎన్టీఆర్ మరణించిన తర్వాత టిడిపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉండేది. తరువాత యూపీఏ, యూపీఏ 2 ప్రభుత్వాలు వచ్చాయి. అప్పుడు కూడా కనీస పరిగణలోకి తీసుకోలేదు. మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు కూడా ఎన్టీఆర్ కు భారతరత్న ప్రకటించలేదు.అయితే ఇప్పుడు ఎన్డీఏలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉంది. ప్రధాని మోదీ చంద్రబాబు విన్నపాలను మన్నిస్తున్నారు. అదే సమయంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరి ఉన్నారు. ఆమె ఎన్టీఆర్ కుమార్తె. చంద్రబాబుతో పాటు పురందేశ్వరి ప్రయత్నిస్తే నందమూరి తారక రామారావుకు తప్పకుండా భారతరత్న వచ్చే అవకాశం ఉంది. ప్రధాని మోదీ తాజాగా ఎన్టీఆర్ ప్రస్తావన తీసుకురావడంతో.. వచ్చే ఏడాది తప్పకుండా భారతరత్న ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# ఆంధ్రా అంటే అమరావతి ఒక్కటే కాదు..



## వైసీపీ కొత్త అస్త్రం

కర్నూలు, మే 5, రాజధాని విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విఫలమైంది. దాని పర్యవసానాలను 2024 ఎన్నికల్లో అనుభవించింది. అయినా సరే అమరావతి రాజధాని విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంకేతాలు పంపుతోంది. మరో కొత్త ప్రచారానికి తెరలేపింది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభమైన సంగతి తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరై అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. అత్యంత వేడుకగా ఈ కార్యక్రమం కొనసాగింది. జాతీయస్థాయిలో సైతం గుర్తింపు సాధించింది. కూటమి ప్రభుత్వానికి ఎనలేని ఖ్యాతిని తెచ్చింది. ప్రధాని నరేంద్ర మోడీ సైతం తమ వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. మూడేళ్లలో ప్రజా రాజధానిని చంద్రబాబు నిర్మించి తీరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ప్రజలు కూడా అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతుందని ఆశిస్తున్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సరికొత్త ప్రచారానికి దిగుతోంది.అమరావతి రాజధాని పునర్నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ఆహ్వానం పంపింది ప్రభుత్వం. కానీ కార్యక్రమానికి ఆయన గైర్హాజరయ్యారు. ఆపై గతం మాదిరిగా అమరావతి టెండర్ల పైన విమర్శలు చేస్తున్నారు.

ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆ పార్టీ సోషల్ మీడియా సైతం ఇదే అంశాన్ని తెరపైకి తెచ్చింది. ప్రభుత్వం భారీగా అప్పులు చేసి అమరావతికి ఆ మొత్తాన్ని పరిమితం చేస్తోందని ఆరోపిస్తోంది. ఆంధ్ర అంటే ఒక్క అమరావతి మాత్రమే కాదని.. ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ ప్రాంతాలు ఉన్నాయని గుర్తుచేస్తోంది. పాలనా వికేంద్రీకరణ అన్నది లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తోంది. గత రెండు రోజులుగా వైసీపీ సోషల్ మీడియా దీనిపైనే పెద్ద ఎత్తున ట్రోల్ చేస్తోంది.మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మీడియాతో మాట్లాడారు. అప్పులు చేసి అమరావతికి పెట్టడం దారుణమన్నారు. ఇది కచ్చితంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని పణంగా పెట్టడమేనని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతమైన అమరావతికి కృష్ణానది ముంపు ప్రమాదం ఉందని చెప్పారు. నిజంగా ఆ భయం లేకపోతే దాదాపు రూ.1100 కోట్లతో ఐదు ఎత్తిపోతల పథకాలు ఎందుకు నిర్మిస్తారని ప్రశ్నించారు. వాటిని నిర్మించకపోతే అమరావతికి రుణాలు ఇవ్వలేమని బ్యాంకులు హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు.అమరావతిలో 59 కోట్లు ఎందుకు ఖర్చు పెడుతున్నారని ప్రశ్నించారు సాకే శైలజానాథ్. తద్వారా కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు రాజధానులఅంశాన్ని తెరపైకి తెచ్చింది. అది వర్కౌట్ కాలేదు. అమరావతిని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించకూడదని భావించింది. కానీ 2024 ఎన్నికల్లో అధికారం కోల్పోవడంతో సీన్ మారింది. మళ్లీ అమరావతికి కొత్త కళ ప్రారంభం అయ్యింది. అంగరంగ వైభవంగా అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవం చేసుకుంది. అయితే ఆ క్రెడిట్ కూటమి ప్రభుత్వానికి దక్కకూడదని ఇప్పుడు కొత్త ఆలోచనలతో ముందుకెళ్తోంది వైయస్సార్ కాంగ్రెస్. ప్రజలకు వాస్తవాలు వివరించే ప్రయత్నం చేస్తోంది.

# లిక్కర్ స్కామ్ లో మరింత దూకుడు...

తిరుపతి, మే 5, ఏపీ లిక్కర్ స్కాంపై స్కాన్ చేస్తున్న సిట్ మరింత దూకుడు పెంచింది. కేసులో కింగ్ పిన్ గా వ్యవహరించిన రాజ్ కేసిరెడ్డి అరెస్టుతో లిక్కర్ డొంకంతా కదులుతోందన్న టాక్ విన్పిస్తోంది. సిట్ విచారణలో కేసిరెడ్డి చెప్తున్న కీలక విషయాల ఆధారంగా విచారణను మరింత స్పీడప్ చేసింది. ఏపీ లిక్కర్ స్కాంతో సంబంధం ఉందటూ వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మరింత మందిని అరెస్ట్ చేసేందుకు సిట్ పావులు కదుపుతుందని సమాచారం. ఈ కేసులో లింక్ ఉన్న ప్రతీ ఒక్కరిని అరెస్ట్ చేసి విచారించేందుకు రంగం సిద్ధం చేసినట్లు ఏపీ రాజకీయవర్గాల్లో టాక్ విన్పిస్తోంది. ఇప్పటివరకు సాగిన విచారణ ఓ లెక్క?ఇకనుంచి సాగనున్న విచారణ మరో లెక్క అనేవిధంగా సిట్ విచారణ కొనసాగనుందని తెలుస్తోంది. ఎందుకంటే ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ గత ప్రభుత్వంలో సీఎంలో పనిచేసిన టీం పెట్టుకున్న పిటిషనును ఏపీ హైకోర్టు విచారించింది. అరెస్టు నుంచి మినహాయింపు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేయడంతో..గత ప్రభుత్వంలో జగన్ ఓఎస్డీగా పనిచేసిన క్రిష్ణమోహన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, బాలాజీ గోవిందప్ప అరెస్ట్ తప్పదా అన్న చర్చ జరుగుతోంది.ఇప్పటికిప్పుడు బెయిల్ ఇవ్వలేమని ఏపీ హైకోర్టు తేల్చి చెప్పడంతో వీరంతా భయపడుతున్నారట. ఎందుకంటే లిక్కర్ స్కాంలో అరెస్టు అయిన కొందరు నిందితులు తమ పేర్లు చెప్పినందున ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఈ ముగ్గురు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లను దాఖలు చేశారు. నిందితులు తమ పేర్లు చెప్పారని, వారి రిమాండ్ రిపోర్టులు ఆధారంగా తమను అరెస్టు చేసే అవకాశం ఉందని గత ప్రభుత్వంలో ఓఎస్డీగా పనిచేసిన క్రిష్ణమోహన్ రెడ్డి, అప్పటి సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డిని అరెస్ట్ భయం వెంటాడుతోందట.అంతేకాదు మద్యం స్కాంలో పాత్రధారిగా అనుమానిస్తున్న బాలాజీ గోవిందప్ప సైతం అరెస్ట్ భయంతో టెన్షన్ పడుతున్నారని టాక్. బెయిల్ ఇవ్వడం కుదరదని హైకోర్టు స్పష్టం చేయడంతో త్వరలోనే ఈ ముగ్గురు అధికారులు అరెస్ట్ తప్పదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏపీ లిక్కర్ స్కాం కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డిని సిట్ కస్టడీలోకి తీసుకొని విచారిస్తోంది. అయితే కస్టడీలో కేసిరెడ్డి పొంతనలేని సమాధానాలు చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది.సిట్ అధికారులు మాత్రం మరింత లోతుగా ప్రశ్నించేందుకు ప్రయత్నిస్తున్నారు. అసలు లిక్కర్ స్కాంకు బీజం వేసిందెవరు? ఇందులో ఎవరెవరు ఉన్నారు.? వారి మధ్య ఎలాంటి సంబంధాలున్నాయి? ఎంత నగదు లావాదేవీలు జరిగాయి.? మొత్తం ఎంత మద్యం సేల్ అయింది? మిగిలిన నిందితులెవరు? కీలక సాక్షిగా భావిస్తున్న విజయసాయిరెడ్డి చెప్పినదంతా నిజమేనా? అన్న ప్రశ్నలు సంధిస్తూ సమాధానాలు రాబట్టే అవకాశం ఉందని పలువురు విశ్లేషకులు అంటున్నారు మరోవైపు కేసులో నిందితులుగా ఉన్న రాజ్ కేసిరెడ్డి, చాణక్య ఆస్తుల వివరాలను సిట్ సేకరిస్తోంది. స్కామ్జరిగిన సమయంలో కొనుగోలు చేసిన ఆస్తుల వివరాలివ్వాలని రిజిస్ట్రార్ శాఖ ఐజీకి లేఖలు ఇచ్చింది సిట్. ఏపీతో పాటు తెలంగాణ ఐజీ రిజిస్ట్రార్కు కూడా లేఖ రాసింది. కేసిరెడ్డి భారీగా ఆస్తులు కొనుగోలు చేసినట్లు గుర్తించారు సిట్అధికారులు. మరోవైపు కేసిరెడ్డి పీఏ పైలా దిలీప్ ను కూడా సిట్ అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కేసిరెడ్డి ఆర్థిక వ్యవహారాలన్నీ దిలీప్ చూశాడని సీట్ గుర్తించింది

# మహిళ అనుమానస్పద మృతి

విజయనగరంగరివిడి మండలం అర్తమూరులో ఓ మహి అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. గ్రామానికి చెందిన యర్ల ఆసిరి తల్లి (70) సోమవారం తెల్లవారుజామున నిప్పు అంటించుకుని మృతి చెందినట్టు గ్రామానికి చెందిన కొందరు, ఇంటిలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలి అగ్నికి ఆహుతయినట్టు మరికొందరు చెబుతున్నారు.ఆమె గత నాలుగు మాసాలుగా కాలుకి ఇన్ఫెక్షన్ అయి తీవ్రంగా బాధ పడటంతో నొప్పి తీవ్రతను భరించలేక నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకుందన్ని ఇంకొందరు అంటున్నారు. ఏది ఏమైనప్పటికి ఒక నిండు ప్రాణం అగ్ని కీలలకు ఆహుతయిన దుర్ఘటన ఇవాళ ఉదయం ఆ గ్రామంలో చోటు చేసుకుంది. మృతిరాలికి ఇద్దరు కుమారులు,మరో ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# కౌలు రైతుల వరం అన్నదాత సుఖీభవ పథకం

### విధివిధానాలతో పాటు..అర్హుల గుర్తింపు ప్రక్రియ ఈనెలలోనే ప్రారంభించేలా ప్రభుత్వం కసరత్తు

అమరావతి,మే5 : అన్నదాత సుఖీభవ పథకం అమలుకు ఎపి లోని కూటమి ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. కౌలు రైతులను ఆదుకునేందుకు ఇప్పటికే ఈ పథకం ప్రకటించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు దీనిని అమలు చేయబోతున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది.. ఇప్పటికే పలు హామీలను అమలు చేస్తుండగా.. మే నెలలో మరో రెండు పథకాలను నెరవేర్చేందుకు సిద్ధమైంది. వీటిలో ముఖ్యమైనది అన్నదాత సుఖీభవ పథకం. దీనికింద ప్రభుత్వం ఒక్కో రైతుకు రూ.20 వేలు చొప్పున సాయం అందజేయనుంది. ఈ పథకాన్ని సొంత భూమి లేని కౌలు రైతులకు కూడా అందించాలని నిర్ణయించింది. ప్రభుత్వం అందించే రూ.20 వేలను.. మూడు విడతల్లో ఇస్తారు. ఈ రూ. 20 వేలల్లో పిఎం కిసాన్ పథకం కింద వచ్చే పథకం కింద ఇచ్చే రూ.6 వేలు కూడా కలుపుతారు. అటవీ భూములపై హక్కులు ఉన్నవారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకానికి సంబంధించి వ్యవసాయశాఖ అధికారులు రైతుల వివరాలను పరిశీలించి, అర్హుల జాబితాను తయారు చేస్తారు. ఈ నెల 20వ తేదీలోగా ఈ జాబితాను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం సూచించింది. పూర్తి వివరాలు సేకరించిన తరవాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభించేందుకు సిద్దగా ఉన్నారు. ఈ పథకం అమలుకు సంబంధించి వ్యవసాయశాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. కాగా ఇప్పటికే మరణించిన లబ్ధిదారుల పేర్లను తొలగించడం, భూ రికార్డులకు అనుగుణంగా లబ్ధిదారుల నమోదు, రైతుల ఐడీ నంబర్లు, పెండింగ్‌లో ఉన్న ఆధార్, ఈకేవైసీ వివరాల సవరణ వంటి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. అటవీ హక్కుల చట్టం కింద హక్కులు పొందిన గిరిజనులకు, అలాగే ప్రత్యేకంగా గుర్తించబడిన అత్యంత వెనుకబడిన గిరిజన వర్గాలకు చెందిన అర్హుల ఎంపిక కోసం గిరిజన శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించింది.

# అకాల వర్షం...

### అరటి రైతులకు మిగిల్చిన దుఃఖం

ఏముంది...ఇంక వారం రోజుల్లో పంట చేతికొస్తుంది...సాగు కోసం చేసిన అప్పులు తీర్చి, మిగిలిన వాటిని కుటుంబ అవసరాల కోసం వాడుకోవచ్చు అనుకున్నారు ఆ రైతులు ఇంకొందరు చేతి కొచ్చిన పంటను ఇప్పటికే అమ్మేశారు. కొనుగోలుదారులు కోసుకుని వెల్లడమే ఇంతలో ఆదివారం ఉదయం వచ్చిన అకాల వర్షం, ఈదురు గాలులు, ఉండవల్లి మరియు పరిసర ప్రాంత రైతులను కోలుకోలేని దెబ్బతీశాయి. ఒక్కసారిగా తమ అంచనాలు తలకిందులు అవడంతో, ఆ రైతులకు మిగిలింది కొండంత దుఃఖమే అకాల వర్షానికి దెబ్బ తిన్న కరెంట్ స్తంభాలు, తెగి పడిన విద్యుత్ వైర్లు, యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసేశారు. అలాగే ఇంటి పైకప్పులు దెబ్బతిని నష్టపోయిన బాధితులకు ఆర్థిక సాయాలు అందజేశారు. మరి ఈ రైతులు పరిస్థితి ఏంటి...??? వీళ్ళని ఆదుకొనేదెప్పుడు...!!!ఎవరు..ఎప్పుడొచ్చి సాయం చేస్తారా... అని ఎదురు చూపులు మిగిలాయి.మనం మంత్రి లోకేష్ నియోజకవర్గంలో ఉన్నాం అని...ఆయన పట్టించుకుంటారు...అని కొండంత ఆశ తో ఎదురు చూస్తున్నామని చెమర్చిన కళ్ళతో రైతులు తమ బాధను వెళ్లబోసుకుంటున్నారు

# పదవీ విరమణ చేపట్టి స్వస్థలానికి వచ్చిన దేశ సైనికుడు వకులభరణం శ్రీధర్ కి ఘన స్వాగతం

### ఘనంగా సన్మానించిన వెంకటేశ్వర కాలనీవాసులు

తిమ్మాపూర్అలుగునూర్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన వకులభరణం శ్రీధర్ భారత ఆర్మీలో 26 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో పనిచేసి పదవి విరమణ చేసి స్వస్థలానికి వచ్చిన నేపథ్యంలో కాలనీవాసులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర కాలనీ వాసులు ముందుగా టపాసులు పేల్చిశ్రీధర్ దంపతులకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందించి , కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ దేశ సేవకు అంకితమై భారత సైన్యంలో 26 సంవత్సరాలుగా నాయక్, సుబేదార్ గా వివిధ రాష్ట్రాలలో జమ్మూ కాశ్మీర్, పంజాబ్, హర్యానా, ఈశాన రాష్ట్రాలతో విధులు నిర్వహించినట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం ఇన్నేళ్లుగా వివిధ హోదాల్లో ఆయా ప్రాంతాల్లో పనిచేయడం అదృష్టంగా, గర్వంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన, మాజీ ఆర్మీ సైనికుడిగా దేశ రక్షణ కోసం తన వంతు సేవ చేయడానికి ఎప్పుడు సిద్ధమేనని శ్రీధర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ ప్రజలు, మాజీ సైనికుడు శ్రీధర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించండి


### లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, మే 05 (శ్రీచక్ర): పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అదే విధంగా రీఓపెన్ అయిన అర్జీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు..అలాగే గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పిజిఆర్ఎస్ కి సంబంధించి వచ్చిన అర్జీలు సక్రమంగా పరిష్కారం అయ్యాయా లేదా అని ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 26, కర్నూలు ఆర్డీఓ వద్ద 25, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, సర్వే ఏడి వద్ద 2, అటవీశాఖ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మత్స్య శాఖ కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ వద్ద 1 అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ప్రధాన మురుగు కాలువల్లో పూడికతీత పనులు

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, మే 5 (శ్రీచక్ర): నగర వ్యాప్తంగా ప్రధాన మురుగు కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభించినట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా రూ.1.06 కోట్లతో 150కి పైగా ప్రత్యేక సిబ్బందితో 52 వార్డుల్లో పూడికతీత పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికే పాతబస్తీలో పూడికతీత పనులు పూర్తి అయ్యాయని, త్వరితగతిన పూడికతీత పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు



కర్నూలు, మే 5 (శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 8 అర్జీలు వచ్చాయి. అర్జీదారుల సమస్యలను అడిగి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీల్లో కొన్ని 1. 40వ వార్డు సుబ్బారావు కాలనీ నందు డ్రైనేజీ కాలువ లేక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు పి.క్రిష్ణ, ఖాజా, అమీర్ బాష తదితరులు విన్నవించారు. 2. తమ అర్హతలు పరిశీలించి టిడ్కో నందు ఇళ్ళు కేటాయించాలని అర్జీదారులం బి.రాజేశ్వరి, బి.యశోద, తదితరులు కోరారు.

## ఓర్వకల్లు ఐటిసి, జి పి కంపెనీ వద్ద పొగాకు రైతులను కలిసిన వైఎస్సార్ సిపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి

### పొగాకు రైతులకు అండగా నిలిచిన వైఎస్ఆర్సిపి





ఓర్వకల్. మే 05(శ్రీచక్ర): ఓర్వకల్లు మండలంలోని ఓర్వకల్లులో ఉన్న ఐటీసీ మరియు జీ పి కంపెనీ గోడౌన్ ను సోమవారం మాజీ ఏమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ఓర్వకల్లు పొగాకు జి పి కంపెనీ వద్ద రైతులు ఆందోళన చేశారు. రైతుల వద్ద పొగాకును కొనుగోలు చేస్తామని అగ్రిమెంట్ చేసుకొని ఇప్పుడేమో కొనుగోలు చెయ్యడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొగాకును క్వింటా రూ. వేలకు కొంటామని ముందుగానే రైతుల నుండి అగ్రిమెంట్ చేసుకొని ఇప్పుడు రూ. వేలకు తీసుకుంటామని పొగాకు కొనుగోలు దారులు చెప్పడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో మంచి ధర పలికిన పొగాకు ,ఇప్పుడు ధర లేక పోవడంతో విలవిలాడుతున్న రైతన్నలు. పొగాకు మద్దత్తు ధర కల్పించాలని చెయ్యాలని డిమాండ్ చేసిన కాటసాని రాంభూపాల్ రెడ్డి. రైతుల పొగాకును కొనుగోలు చేసేదాకా రైతులకు అండగా ఉంటామని లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కాటసాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల వైయస్సార్సీపి నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# 'నమస్తే'తో వ్యర్థ పికర్స్‌కు గుర్తింపు

### × నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ డా. కె.విశ్వేశ్వర్ రెడ్డి





కర్నూలు, మే 5 (శ్రీచక్ర): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజేడ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ (నమస్తే) పథకం వ్యర్థాలను ఏరుకునే పికర్స్‌లకు గుర్తింపును ఇచ్చి, ప్రభుత్వాల పథకాల సద్వినియోగానికి ఎంతగానో దోహదపడుతుందని నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ డా. కె.విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో 'నమస్తే' కార్యక్రమ ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య అధికారి మాట్లాడుతూ.. వ్యర్థాలను సేకరించే వ్యక్తులు (వేస్ట్ పికర్స్), పారిశుద్ధ్య కార్మికులను (సఫాయి కర్మచారి) అధికారికంగా గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు నమస్తే పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించాయన్నారు. వ్యర్థాలను సేకరించే వ్యక్తులకు సురక్షితమైన, గౌరవప్రదమైన, స్థిరమైన జీవనోపాధిని అందించడం జరుగుతుందని, ఇందుకోసం గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ చేయించడం వంటివి చేపట్టాల్సి ఉంటుందన్నారు. నమస్తే వెబ్సైట్లో ప్రొఫైల్ పెట్టాక వారికి అధికార గుర్తింపు వస్తుందన్నారు. తద్వారా వారికి భద్రత, భరోసా కల్పించడంతో పాటు వారి సామర్థ్యాన్ని పెంపొందించడానికి వృత్తి నైపుణ్యం మెరుగుదలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లు, ఆయుష్మాన్ భారత్ కింద వైద్యం పొందవచ్చని, వ్యర్థాలను సేకరించే వాహనాల కొనుగోలుకు రూ.5 లక్షల వరకు రాయితీతో కూడిన రుణాలు పొందవచ్చన్నారు. కాబట్టి వ్యర్థాలను సేకరించేవారు ప్రభుత్వాల నుండి ప్రయోజనాలు పొందేందుకు నమస్తే పథకంలో నమోదు కావాలని కోరారు. దీని కోసం స్థానిక శానిటేషన్ ఇన్స్పెక్టర్ లేదా నమస్తే కార్యక్రమం ఆర్ఓ 9492469964 నెంబర్‌కు కాల్ చేయవచ్చని ప్రజారోగ్య అధికారి సూచించారు. అనంతరం క్యాంపులో పాల్గొన్న దాదాపు 100 మంది వెస్ట్ పికర్స్ తమ ప్రొఫైల్ నమోదు చేసుకుని, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా కొరకు దరఖాస్తు చేసుకున్నారు.అంతకన్నాముందు పికర్స్‌కు నమస్తే కార్యక్రమంపై నమస్తే కార్యక్రమ (స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్) స్టేట్ కోఆర్డినేటర్ అనిల్, ప్రాజెక్ట్ డైరెక్టర్ చిట్టిబాబులు అవగాహన కల్పించారు.

# పాఠశాలల పునర్వ్యవస్థీకరణలోని అసంగతాలను తొలగించాలి.."

### ఏపీటీఎఫ్ ధర్నా, మెమొరడం సమర్పణ.

మే 05 ఎమ్మిగనూరు..విద్యా వినాశకర జీవో 117 కు అమెండ్మెంట్స్ గా తీసుకొస్తున్న విధానాలు విద్యారంగాన్ని అతలాకుతలం చేస్తున్నాయని వాటిని ఖండిస్తూఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఎమ్మిగనూరు పాత తాలూకా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు అర్బన్ శాఖ అధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన ధర్నా చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి నాటూరు రవికుమార్ మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ మూడు, నాలుగు, ఐదు తరగతుల విలీనాన్ని నిలిపివేసి పాఠశాలలను పూర్వ స్థితిలో కొనసాగిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చకపోగా ఫౌండేషన్ పాఠశాలల పేరుతో కొన్ని పాఠశాలలను 1,2 తరగతులకే పరిమితం చేయడం ద్వారా ప్రాథమిక విద్యను నిర్వీర్యం అవుతున్నదని అలాగే బేసిక్ ప్రైమరీ స్కూల్స్ లో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని 1: 30గా తీసుకోవడం ద్వారా ఉపాధ్యాయులను మిగులుగా చూపనున్నారని, ఆదర్శ ప్రాథమిక పాఠశాలలకు పి ఎస్ హెచ్ఎం పోస్టును మంజూరు చేయాల్సిన చోట ఉన్నత పాఠశాలలో మిగులు సబ్జెక్టు టీచర్లను సర్దుబాటు చేస్తామనడం, సబ్జెక్ట్ టీచర్లను కేటాయించాల్సిన ప్రాథమికోన్నత పాఠశాలకు మిగులు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను ఇస్తామనడం వంటి అసంబద్ధాలు ఎన్నో చోటు చేసుకుంటున్నాయని ఇప్పటికే జీవో 117 కారణంగా గడచిన విద్యా సంవత్సరం 11 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వలసబాట పట్టారని ఈ అసంబద్ధాలు కూడా అమలు అయితే గనుక ఈ వలసలు మరింత ఎక్కువై ప్రభుత్వ పాఠశాలలు మనగడే ప్రశ్నార్థకమవుతుందని తక్షణమే ఈ విధానాలకు స్వస్తి పలికి ప్రతి గ్రామంలో ఒకటి నుంచి ఐదు తరగతులతో కూడిన ప్రాథమిక పాఠశాల వ్యవస్థ అలాగే 6 నుంచి 10వ తరగతి లేదా 12 వ తరగతి తో కూడిన ఉన్నత పాఠశాల విధానాన్నీ పునవ్యవస్థీకరించాలని డిమాండ్ చేశారు. జోన్ కన్వీనర్ పాపన్న మాట్లాడుతూ 12వ వేతన సవరణ కమిషన్ ను ఏర్పాటు చేసి 30% ఐ ఆర్ ను ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న మూడు డి ఏ లను, బకాయి పడ్డ సరెండర్ లీవ్లను, పిఆర్సి అరియర్స్ ను చెల్లించాలని కోరారు.జిల్లా ఉపాధ్యక్షులు కాసింజి మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2003 డిఎస్సి వారికి తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జీవో వన్ వన్ సెవెన్ కు వ్యతిరేకంగా నాడు వందరోజుల ఉద్యమం ఏపీటీఎఫ్ చేసినదని నేడు కూడా ఉద్యమ బాట పట్టిన తొట్ట తొలి






సంఘం ఏపీటీఎఫ్ అని మా ఈ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో 9వ తేదీన జిల్లా కేంద్రంలోనూ 14వ తేదీన విజయవాడ కేంద్రంలోనూ రాష్ట్రస్థాయి ధర్నాలు చేపడతామని తెలియజేశారు.అనంతరం మండల తాసిల్దార్ శేషఫణి కి మెమోరాండం సమర్పించడం జరిగినది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిలర్ పరశురాం, జిల్లా కార్యదర్శి రంగనాథ్, వీరేష్, జిల్లా ఆడిట్ కన్వీనర్ రాఘవేంద్ర సభ్యులు హేమంత్ కుమార్ ఎమ్మిగనూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి కే శ్రీనివాసులు, హెచ్ఆర్ రాఘవరెడ్డి, మాదిగుండు నాగరాజు, పెద్దకడబూరు మండల ప్రధాన కార్యదర్శి జట్టప్ప, ఆస్పరి అధ్యక్షులు లక్ష్మన్న, సీనియర్లు రామన్న, మునిస్వామి, ప్రతాప్ సిన్హా , ఎంఎన్ మల్లికార్జున, కనికే నాగరాజు, నాగభూషణం, వీర నాగేంద్ర, ఆబిలి వెంకటేష్, ముచ్చిగిరి వీరేశ, రాజశేఖర్, పిబి నారాయణ, వీర శేఖర్, బియన్ ప్రవీణ్, ఎం ప్రవీణ్, కామర్తి శ్రీనివాసులు, బుట్టా శ్రీనివాసులు, బసవరాజు, లతీఫ్, చాంద్ భాషా, సీజీ ఈరన్న, చిలకలదోన ఈరన్న, శివ, నిఖిల్, గోవిందు, కె ఆర్ వెంకటేశ్వర్లు, నారాయణపురం శ్రీనివాసులు,మేటి నరసప్ప, మధు గోపీనాథ్, కిరణ్ కుమార్,నాగరాజు తదితరులు హాజరయ్యారు.

# వేసవిలో జర్నలిస్ట్ లు జాగ్రత్తగా ఉండాలి

### నంద్యాలలో రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో టోపీల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల రూరల్ తహశీల్దార్ సత్య శ్రీనివాసులు ఆర్ఐ మాధవి రెడ్డి



నంద్యాల, మే 5 ( శ్రీచక్ర): వేసవిలో జర్నలిస్ట్ లు జాగ్రత్తలు పాటించాలని తహశీల్దార్ సత్య శ్రీనివాసులు ఆర్ఐ మాధవి రెడ్డి అన్నారు.సోమవారం నంద్యాల నగరంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సత్య శ్రీనివాసులు రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనువాసులు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి హాజరై టోపీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు వార్తల సేకరణ కోసం అనేక ప్రాంతాలకు ఎండలో ప్రయాణం సాగించాల్సి ఉందన్నారు. దీంతో జర్నలిస్ట్ లు వడదెబ్బకు గురై ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కావున జర్నలిస్ట్ లు వేసవిలో తగు జాగ్రత్తలు పాటిస్తూ,రక్షణ పొందాలని పేర్కొన్నారు.రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనువాసులు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో జర్నలిస్ట్ లకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జర్నలిస్టుల మాట్లాడుతూ వేసవిలో జర్నలిస్ట్ ల సంరక్షణ కోసం రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు టోపీలు పంపిణీ చేయడం అభినందనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు దేవందేర్ రెడ్డి, గంగధర్ రెడ్డి , పి.వెంకటేశ్వర్లు అనుముల శ్రీనివాసులు ,ఎలిజబెత్ రాణీ రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు భూపాల్,రమేష్ ,బాలకృష్ణ శివ ,చిన్నబుజ్జి , అభిమన్యు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# హడలెత్తిస్తున్న కోతులు



నంద్యాల , మే 05-పట్టణంలో ఏ వీధిలో చూసినా కోతులు గుంపులుగా తిరు గుతూ హడలెత్తిస్తు న్నాయి. కనిపించిన వారిపై అవి దాడులు చేస్తున్నాయి. ఇళ్లల్లో దూరి సరకులు, ఏదీ పడితే అది లాక్కెళ్తున్నాయి. ద్విచక్రవాహ నాలు, ఆటోలు, నాలుగు చక్రాల వాహనాలపై కూర్చొని దొరికిన వాటిని చించివేస్తున్నాయి. అద్దాలు పగులగొడుతున్నాయి. కోతుల చేష్టలతో నష్టపోతున్నామని వాహనదారులు అంటున్నారు. అపార్టుమెంటు వాసుల బాధలు వర్ణనాతీతం . వీటి బారి నుంచి కాపాడాలని పట్టణ వాసులు కోరుతున్నారు. ఈ విష యమై అధికారులను వివరణ కోరితే ఒకరిపై ఒకరు చెప్పుకోవడం గమనార్హం.

# బిజెపిలోకి హసన్ బాద్ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు



రామచంద్రపురం,మే 5 ( శ్రీచక్ర)రామచంద్రపురం మండలం ఆసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు ఈ మేరకు సోమవారండా! బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయి రామచంద్రపురం పట్టణంలో జరిగిన వక్ఫ్ చట్టం 2025 ప్రజా అవగాహన సదస్సులో జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా బీజేపీ ఇంచార్జి కర్రి చిట్టిబాబు, మాజీ ఎమ్మెల్యే అయ్యా వేమాజీ, వక్ఫ్ చట్టం స్పోక్ పర్సన్ పెద్దిరెడ్డి రవికిరణ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం,జాతీయ బీజేపీ కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు నల్లా పవన్,కో కన్వీనర్ సలాది శేఖర్,రామచంద్రపురం రూరల్ మండల బీజేపీ అధ్యక్షులు అకేటి శ్రీ కృష్ణ వారి సమక్షంలో రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు బీజేపీ పార్టీలో జాయిన్ అయ్యారు. ఈసందర్భంగాసర్పంచ్నాగిరెడ్డిసతీష్రావుమాట్లాడుతూ ప్రధాన మంత్రిమోడీగ్రామాల అభివృద్ధికి, పంచాయతీల అభివృద్ధికి గ్రామాల స్వపరిపా లకు, స్వచ్ఛభారత్, రైతు భరోసా,వికసిత్ భారత్వంటిఅనేక అభివృద్ధి కార్యక్రమాలకుఆకర్షితున్ని లోజాయిఎఆయ్యానని తెలియజేశారు.



# మేమంతా ఒకే టీడీపీ కుటుంబం.., మమ్మల్ని ఎవ్వరూ విడదీయలేరు...,

**టిడిపి ఆత్మీయ సమీక్షా సమావేశంలో మాట్లాడిన గూడూరు ఎమ్మెల్యే పాశం. సునీల్ కుమార్..., మండల అధ్యక్షుడు పదవికి రాజీనామా చేసిన మద్దాలి సర్వోత్తమ రెడ్డిని మరలా టిడిపి పార్టీలోకి ఆహ్వానించిన గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్...,**



కోట మే 5 (శ్రీచక్ర ): టిడిపి పార్టీలో మేమంతా ఒకే కుటుంబం లాంటివారమనీ మమ్మల్ని ఎవ్వరూ విడదీయలేరని గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని మండల అధ్యక్షులు మద్దాలి.సర్వోత్తమ రెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన టిడిపి ఆత్మీయ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో గూడూరు ఎమ్మెల్యే పాశం. సునీల్ కుమార్ మాట్లాడుతూ కోట మండల అధ్యక్షుడు సర్వోత్తమ రెడ్డి టిడిపి పార్టీకి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.కాకపోతే పలు అనివార్య కారణాల వలన కొంత గ్యాప్ వచ్చిందే తప్ప మా మధ్య ఎలాంటి వివాదాలు లేవని తెలిపారు.కోట మండలానికి వస్తే నేను సర్వోత్తమ రెడ్డి నివాసానికే వస్తానని చెబుతూ అదేవిధంగా అత్యధిక ప్రాధాన్యత కూడా ఇస్తానన్నారు.అలాంటి సర్వోత్తమ రెడ్డిని నేను టిడిపి పార్టీలో దూరం ఎలా చేసుకుంటానని అన్నారు. ఇటీవలన మద్దాలి సర్వోత్తమ రెడ్డి పార్టీ కి, సభ్యత్వానికి రాజీనామా చేయడం అందరికీ తెలిసిందే.అయితే ఆ రాజీనామాను ఆత్మీయ సమీక్ష సమావేశంలో మద్దాలి.సర్వోత్తమ్ రెడ్డి ఎమ్మెల్యే శాసన సునీల్ కుమార్ సమక్షంలో నేను ఆ రాజీనామా ను ఉపసంహరించుకుంటున్నానని బహిరంగంగా తెలియజేశారు.కోటలో కొంతమంది రాజకీయంగా దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు.కోట మండలంలో రానున్న ఎన్నికలు ను దృష్టిలో పెట్టుకుని ఇకమీదట అందరూ టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు కలిసికట్టుగా టిడిపి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలియజేశారు.కోట మండలంలో ఉండే నాయకులు మధ్య ఎలాంటి తారతమ్యాలు లేకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మద్దాలి.సర్వోత్తమ రెడ్డి,వాకాడు మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్, నెల్లూరు.మోహన్ రెడ్డి,టిడిపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గండవరం. సుష్మారెడ్డి,సన్నారెడ్డి.విజయ శేఖర్ రెడ్డి, పలగాటి.భాస్కర్ రెడ్డి ఎంపీటీసీ దారా. సురేష్,షంషుద్దీన్,శ్రీ కనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్ చిల్లకూరు.దశరథరామిరెడ్డి,కోకర్ల.మధు యాదవ్,మాజీ మండలాధ్యక్షుడు పాదర్తి.కోటారెడ్డి,తీగల.సురేష్ బాబు, రాధాకృష్ణారెడ్డి,కొనిశెట్టి.రమేష్,వాకా. విజయభాస్కర్ రెడ్డి,పల్లెమల్లు. వెంకట కృష్ణారెడ్డి,షేక్ మస్తాన్ బాష,కోట,వాకాడు ,చిట్టమూరు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.11.5 కోట్లతో ద్రాక్షారామంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు

**కోనసీమ జిల్లాలో తొలి ఎమ్మెస్ ఎంఈ పార్క్ కు శ్రీకారం మంత్రి సుభాష్ వెల్లడి.**

రామచంద్రాపురం, మే 5 ( శ్రీచక్ర) రామచంద్రపురం మండలం ద్రాక్షారామం గ్రామంలో రూ. 11.5 కోట్లతో 4 ఎకరాలు స్థలంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయఉన్నట్టు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాస్ వెల్లడించారు. దీంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సూక్ష్మ చిన్న, మధ్యతరహ ఇండస్ట్రియల్ పెడదామనే ఆశావాహులకు మంత్రి సుభాష్ శుభవార్త చెప్పారు .ఈమేరకు ఆయన రామచంద్రపురంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ( ఎం ఎస్ ఎం ఈ )ల ఏర్పాటుకు ఊతమిస్తూ కూటమి ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందన్నారు. ద్రాక్షారామం సమీపంలోని ఆదివారంపేట రోడ్డు గురుకుల పాఠశాల వద్ద ఈ పార్కు నిర్మాణం చేస్తామన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లోనూ ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2027- 28 నాటికి 15 వేల ఎమ్మెస్ ఎం ఇ యూనిట్లు నెలకొల్పే లక్ష్యమని, వీటి ద్వారా సుమారు 2 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగ నిర్మూలన కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇండస్ట్రియల్ పార్కులకు రూపకల్పన చేసిందన్నారు.



అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే- డే రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 10 నియోజకవర్గాల్లో 30 ఎమ్మెస్ ఎంఈ పార్కుల కు వర్చువల్ గా శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. తన సొంత నియోజకవర్గం రామచంద్రపురంలో ఇండస్ట్రియ ల్ పార్కు ఏర్పాటు ద్వారా అనేక మందికి ఉద్యోగ, ఉపాధి దొరుకుతుందన్నారు. తన నియోజకవర్గ పరిధిలో 40 సంవత్సరాలు లోపు, భర్తలను కోల్పోయిన వితంతువులు 160 మంది వరకూ ఉన్నారని, తొలి ప్రాధాన్యతలో వారికి అవకాశం ఇస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త, ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే కూటమి ప్రభుత్వా లక్ష్యంగా ముందుకెళుతున్నామన్నారు. ఇండస్ట్రియల్ పార్కులో మహిళలు సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఉత్సాహంతో ముందుకు వస్తే అండగా ఉండి చేయూత నందిస్తామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే పార్కుకు అవసరమైన స్థలం సిద్ధంగా ఉందని, త్వరలోనే ఇండస్ట్రియల్ పార్కు సిద్ధం చేసి పరిశ్రమలు ప్రారంభించుకునేలా మౌలిక సదుపాయాల చర్యలు చేపట్టామన్నారు. ప్లగ్ అండ్ ప్లే విధానంలో మౌలిక సదుపాయాల కల్పన చేసి, పరిశ్రమల ఏర్పాటు సుగమం చేస్తామని పేర్కొన్నారు. ఏదో ఒక పరిశ్రమ పెట్టాలని ఆలోచన ఉన్నవారు ముందుకు వస్తే బ్యాంకు రుణాలు మంజూరు చేసేలా వారికి సహకరిస్తామన్నారు. ఎమ్మెస్ ఎం ఇ ఇండస్ట్రియల్ పార్కులతో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామన్నారు. రద్దీగా ప్రాంతాల్లో మహిళలకు 8 చోట్ల టీ స్టాల్ ఏర్పాటు చేసి, జీవనోపాధి పొందేలా చర్యల తీసుకున్నామన్నారు. ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు, వేలాదిమంది జీవనోపాధి పొందుతారని మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు.

# సగరకుల ఆరాధ్య దైవం భగీరథుడు :డాక్టర్ చప్పిడి





రామచంద్రపురం,మే 5 ( శ్రీచక్ర)సగరకుల ఆరాధ్య దైవం భగీరథుడు అని వెనుకబడిన తరగతుల సంక్షేమ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు శంఖవరం గ్రామంలో భగీరథ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా డాక్టర్ చప్పిడి భగీరథ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది . ఇంకా సగరలు సగరుకులానికి చెందినవారు సుమారు 30 లక్షల మంది ఉన్నారని ఆంధ్ర తెలంగాణ కర్ణాటక మొదలగు రాష్ట్రాలలో ఎక్కువగా ఉన్నారని వారి కృషి అంత సంచార జీవితం తోటే గడుస్తుందని కానీ ఈ రోజుల్లో ప్రోక్లైన్స్ కాంక్రీట్ మిక్సర్ ఇటువంటి అధునాతన యంత్ర పరికరాలు వచ్చి వీరికి జీవనోపాధి కొంచెం ఇబ్బందిగా ఉండటం జరుగుతుంది అయితే ప్రభుత్వం వీరికి మంచి అవకాశాలు కల్పించి ఈ మిక్సర్స్ ఇవన్నీ వాళ్ళు కొనుక్కునే విధంగా వివిధ పనిముట్లు అవి కూడా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం కచ్చితంగా సమకూరుస్తుందని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి ఆశాభావం వ్యక్తం చేశారు వీరు పారా గుణపం మొదలగు చిన్న పరికరాలతో ఎక్కువ కష్టపడతారని కూటమి ప్రభుత్వం అన్ని విధాల వీరిని ఆదుకుంటుందని చెప్పారు కార్యక్రమంలో కటారి సత్యనారాయణ ముల్కీ రాంబాబు ముల్కీ అప్పన్న జలసూత్రపు శీను కేత శ్రీరామ్ గాలి రవికృష్ణ గోవింద్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు

# ఏ ఎన్ ఎం లకు వ్యాక్సినేషన్ పై శిక్షణ





రామచంద్రపురం,మే 5 ( శ్రీచక్ర)దాక్షారామ సచివాలయం నందు ద్రాక్షారామ, వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు సంబంధించిన ఏఎన్ఎం లకు యు విన్ వాక్సినేషన్ పై శిక్షణ ఇచ్చారు. గర్భిణీ స్త్రీలకు మరియు అప్పుడే పుట్టిన బిడ్డ మొదలు నుండి ఐదు సంవత్సరముల వరకు పిల్లలకు వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక టీకాలు నిర్ణయించిన కాలంలో తప్పకుండా వెయ్యాలని, వాటి వివరములను యు విన్ పోర్టల్ లో నమోదు చేయాలని జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సునీల్ తెలిపారు. డాక్టర్ ఎన్ ప్రశాంతి సబ్ డివిజన్ ఆఫీసర్ మాట్లాడుతూ యు విన్ పోర్టల్ లో వాక్సినేషన్ వివరాలు నమోదు చేయడం వలన వ్యాక్సిన్ సర్టిఫికెట్ పొందవచ్చునని తెలిపారు. కొత్తగా వ్యాక్సిన్ సైట్ ఎలా క్రియేట్ చేయాలి, డ్యూలిస్ట్ ఎలా క్లియర్ చేయాలి, మొబైల్ నెంబర్ తో వాక్సిన్ పొందిన వారిని ఎలా ఎంటర్ చేయాలి అంశాలపై శిక్షణ ఇచ్చామని జి కమల్ శేషు డివిజనల్ సూపర్వైజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ వెంకటేశ్వరరావు, సిహెచ్ఓ వీరవేణి , సూపర్వైజర్లు సిహెచ్ సూర్య రావు , కే శ్రీనివాస్ , రత్నం ,జానకమ్మ గారు,వరలక్ష్మి , ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు

# గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ని కలిసిన గండవరం....,

కోట మే 5శ్రీ చక్ర) : కోట మండలంలో టీడీపీ మండలా ధ్యక్షులు మద్దాలి సర్వోత్తమరెడ్డి నివాసంలో జరిగిన టీడీపీ ఆత్మీయ సమావేశం లో తిన్నెలపూడి గ్రామానికి చెందిన టీడీపీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గండవరం సుష్మారెడ్డి గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే ను అందజేశారు. అనంతరం గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ తో గండవరం సుష్మారెడ్డి పలు విషయాలను చర్చించారు. అంతేకాకుండా టీడీపీ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట మండలంలో గత మూడు దపాలుగా టీడీపీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గండవరం సుష్మారెడ్డి ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు.మహిళలు గా ఉంటూ టీడీపీ పార్టీ కోసం నిలబడడం ఉత్తమమైందని అభినందించారు.గండవరం





సుష్మారెడ్డి తో పాటు సీనియర్ టీడీపీ నాయకులు పలగాటి భాస్కర్ రెడ్డి,మద్దాలి సర్వోత్తమ రెడ్డి,కాల్తీరెడ్డి.నరేంద్ర రెడ్డి,కోట టీడీపీ మండల ఉపాధ్యక్షులు మర్రి.అనీల్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో..,రావూరి. వెంకటేశ్వర్లు దాత్రుత్వంతో..,కుట్టు మిషన్ అందజేత....,



కోట మే 5 (శ్రీ చక్ర) : కోట మండలంలో శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో వాకాడు మండలం సిద్ధిగుంటపాలెం గ్రామానికి చెందిన వాకాటి శ్రీలక్ష్మమ్మ కు 11 వేల రూపాయలు విలువ చేసే కుట్టు మిషన్ ను అందజేయడం జరిగింది. అనంతరం శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి నిర్వాహకులు అల్లం.రమణయ్య మాట్లాడుతూ నెల్లూరు వాస్తవ్యులు రావూరి వెంకటేశ్వర్లు దాత్రుత్వంతో ఈ సహాయార్థం అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పెళ్లూరు.కోటేశ్వర్ రెడ్డి,ఆవుల. సుబ్బయ్య,వెంపులూరు.బాబురావు, పన్నగసాయి లు పాల్గొన్నారు

# యాక్సిస్ ఎనర్జీతో ప్రజలపై భారం

**తిరస్కరించిన ఒప్పందాన్ని ఎలా పునరుద్ధరిస్తారు**
**సిపిఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శి విమర్శలు**

విజయవాడ,మే5(ఆర్ఎన్ఎ): యాక్సిస్ ఎనర్జీ వెంచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్తో కూటమి సర్కారు ఇప్పుడు యూనిట్ ఏకంగా రూ.4.60 చొప్పున కొనుగోలుకు సిద్ధం కావడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వం రూ. 2.49 పైసలకే యూనిట్ ను కొనుగోలు చేస్తేనే విషం కక్కిన కూటమి పెద్దలు.. ఇప్పుడు ఏకండా రూ. 4.60 పైసలకు ఎలా ఒప్పందం చేసుకుంటారని ప్రశ్న వినిపిస్తోంది. ఈ ఒప్పందాన్ని ఏపీ ప్రభుత్వం వెంటనే రద్దు చేసుకోవాలని సీపీఎం డిమాండ్ చేస్తోంది. దీనిపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. '2018లో తిరస్కరించిన ఒప్పందాన్ని తిరిగి తీసుకుని రావడం దారుణం. రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్లు- భారం మోపి, యాక్సిస్ కంపెనీకి కట్టబెట్టడానికి టిడిపి కూటమి ప్రభుత్వం చేయించిన ఈ ఒప్పందం ఎంత మాత్రమూ అనుమతించం. రాష్ట్ర ప్రజలపై పాతికేళ్ళపాటు రూ.15 వేల కోట్లు భారం వేసే ఈ ఒప్పందాన్ని విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ (ఏపిఈఆర్సి) ఆమోదముద్ర వేయడం అన్యాయం. దేశంలోని అనేక రాష్ట్రాల్లో యూనిట్ రూ.2 లు, 2.50లకి ఒప్పందాలు జరుగుతున్నాయి. గతంలో అదానీ సంస్థతో సెకీ ద్వారా సోలార్ విద్యుత్ యూనిట్ రూ.2.49లు ఒప్పందం చేసుకోగా అది అధిక రేటు- అని తెలుగుదేశంతో సహా అన్నిపక్షాలు విమర్శించాయి. నేడు దానికంటే రూ.2.10లు అధికంగా చేసే ఒప్పందాలు చేసుకోవడం దారుణం. దీన్ని వెంటనే రద్దు చేసుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. యాక్సిస్' తో విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ మండిపడింది. సంపద సృష్టిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఇప్పుడు దోచుకోవడమే పనిగా పెట్టు-కున్నారని వైఎస్సార్సీపీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. 'కూటమి పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం.

# మంచివారితోనే స్నేహం మంచిది !

**(ఆధ్యాత్మిక చింతన )**

తిరుమల,మే5(ఆర్ఎన్ఎ): మంచి వ్యక్తులతో స్నేహం... ఎప్పుడూ సత్యమే పలికేలా చేస్తుంది. బుద్ధి మాంద్యాన్ని తొలగిస్తుంది. జ్ఞానాన్ని పెంచుతుంది. సమాజంలో గౌరవాన్ని కలిగిస్తుంది. కల్మషాలను పోగొడుతుంది. మనసును నిర్మలంగా ఉంచుతుంది. పేరు ప్రతిష్టలు పెరిగేలా చేస్తుంది. మనోవికాసాన్ని కలిగిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే... సజ్జనులైన వారి సాంగత్యం సకలార్థ సాధనం అని పెద్దలు చెబుతారు. అలా ప్రతి ఒక్కరిని ప్రేమించగలగాలి. ప్రేమ అంటే ఇరువురు స్త్రీ పురుషుల మధ్య ఉండేదేనా, ఉద్భవించేదేనా? కాదు. ప్రేమకు పరిమితి లేదు. తెగని పక్షిలా దిగంతాలకు, అనంతాలకు ఎగిరిపోయే ఒక అమృత కెరటం. అయితే అది అపురూపమైనదే గానీ ఎవరికీ అందుబాటులోకి రానిది అదే దాని ప్రత్యేకత. నిజానికి ఈ లోకం ఇంత సజావుగా నడుస్తోందంటే దానికి కారణం, మూలం... ప్రేమే. ప్రేమ... భగవంతుడి ప్రతిరూపమే. ఏమిటి? మనుషుల్లోని స్వార్థం, మూర్ఖత్వం, దురాశ... ఈ దుర్గుణాలవల్ల వంచనకు గురవుతున్నామన్న సత్యం అమాయకులమైన మనకర్థం కాదు. అర్థమయ్యేసరికి మన జీవితమే ముగిసిపోతుంది.

# ఏపీలో విచిత్రవాతావరణం

విజయవాడ, మే 5, ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం వరకు భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉంటాయి. మంగళవారం వరకు పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు చెట్ల కిందకు వెళ్లి నిలబడరాదని ఏపీ విపత్తులు నిర్వహణ శాఖ సూచించింది. మరోవైపు రానున్న రెండు రోజులు ఉష్ణోగ్రతలు 41.5 డిగ్రీల నుంచి 43 డిగ్రీల మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారుశ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం , అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి–మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, కృష్ణా, ఎన్టీఆర్, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఆదివారం నాడు మోస్తరు వర్షాలు కురవనున్నాయి. తిరుపతి మంగనెల్లూరులో శనివారం 42.8 డిగ్రీల పగటి ఉష్ణోగ్రత నమోదైంది. బలమైన ఈదురుగాలులు వీచే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కిందకు వెళ్లకూడదని సూచించారు. నేడు కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు 41–42.5లీఅ మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందని, ఎండల నుంచి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నాయి. విశాఖ, అల్లూరి, ఉభయ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు.. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురవనున్నాయి. పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముందన్న రాష్ట్ర విపత్తుల నిర్వహణశాఖ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మరోవైపు విజయవాడ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. భారీ ఈదురు గాలులు, ఉరుములతో వర్షం కురుస్తోంది. వాతావరణం చల్లగా మారడంతో సేదదీరుతున్నారు నగర ప్రజలు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా



వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది. 5 జిల్లాలకు రెడ్ అలర్ట్, 6 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారరు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్. ప్రకాశం,కృష్ణా,బాపట్ల, నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు చెప్పారు. పిడుగులు కూడా పడొచ్చు. గంటకు 60–85 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఇక అల్లూరి సీతారామరాజు, విజయనగరం, అనకాపల్లి పలు చోట్ల పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలుకురవొచ్చు. విశాఖ, కాకినాడ, కోనసీమ పరిసర జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. హోర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదని సూచించారు. ప్రకాశం, కృష్ణా, బాపట్ల, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయంది. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 60–85 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయంది. ఇక అల్లూరి సీతారామరాజు, విజయనగరం, అనకాపల్లి, విశాఖ, కాకినాడ, కోనసీమ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది విపత్తుల నిర్వహణ సంస్థ. ఈ జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయంది. విశాఖ, కాకినాడ, కోనసీమ పరిసర జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వానలు పడతాయంది. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. హోర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదని చెప్పింది. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది.

## మూడేళ్లలో ముగింపు సాధ్యమేనా

గుంటూరు, మే 5, అమరావతి రాజధాని రీలాంచ్ పనులు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన పూర్తయిన తర్వాత పాత డిజైన్లతోనే నిర్మించాలని నిర్ణయించారు. ఇప్పటికే సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు సంబంధించిన డిజైన్లు పూర్తి కావడంతో పాటు వాటికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి కావడంతో ఇక నిర్మాణ పనులు ఊపందుకోనున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీనులైన వేదిక నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడేళ్లలో అమరావతి రాజధాని పనులను పూర్తి చేస్తామని చెప్పారు. మోదీ కూడా తన ప్రసంగంలో మూడేళ్లలో పూర్తి అవుతుందని తెలిపారు. దీంతో అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతలన్నీ మున్సిపల్ మంత్రి నారాయణకు చంద్రబాబు నాయుడు అప్పగించారు.అయితే మూడేళ్లలో అమరావతి నిర్మాణపనులు పూర్తి కావడం అంటే ఆషామాషీ కాదు. 365 రోజులు 24 చీ 7 పనిచేసినా సమయం సరిపోతుందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పునాదులు తీయడం నుంచి నిర్మాణాలు పూర్తి చేయాలంటే అంత సులువు కాదని ఇంజినీరింగ్ నిపుణులు చెబుతున్నారు. ఒక్కొక్క టవర్ నిర్మాణం చేయాలంటే ఎంతో సమయం తీసుకుంటుంది. అందుకు అవసరమైన ముడిసరుకుతో పాటు అనుభవజ్ఞులైన ఇంజినీర్లతో పాటు కార్మికులు కూడా అవసరం. అంతా తీసుకున్నా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పరిస్థితులు రాజధాని నిర్మాణ పనులకు తరచూ అంతరాయం ఏర్పరచే అవకాశముందని అంచనాలు వినపడుతున్నాయి వర్షాలు.. తుపానులు... సముద్ర తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం కావడంతో నిత్యం వర్షాలతో పాటు తుపానులు కూడా ఏడాదిలో ఎక్కువ సార్లు వస్తుంటాయి. జులై నెల వచ్చిందంటే ఇక వర్షాలు మామూలుగా పడవు. ఆగస్టు నుంచి కొంత వర్షాల విషయంలో తెరిపి ఇచ్చినప్పటికీ అక్టోబరు, నవంబరు నెలలో తుపానులు పొంచి ఉన్నాయి. సముద్ర తీర ప్రాంతానికి అమరావతి దగ్గరగా ఉండటంతో ఈదురుగాలులతో పాటు భారీ వర్షాలు పడితే పనులకు ఆటంకం ఏర్పడే అవకాశాలున్నాయంటున్నారు. మే నెలలో డిజైన్లు ఖరారయి పనిలో దిగి పునాదులు తవ్వేసరికి జులై వచ్చేస్తుంది. ఇక వర్షాలతో పనులు ముందుకు సాగే అవకాశం లేదు. పోలవరం పనులే పదేళ్ల నుంచి వివిధ ఆటంకాలతో పూర్తి కాకపోవడాన్ని చూసినట్లు ఇంజినీర్లు చెబుతున్నారు. వేసవిలో కూడా అకాల వర్షాలు ముంచెత్తుతున్నాయి. మరో వైపు కృష్ణానదికి వరద ముప్పు ఎప్పుడూ పొంచి ఉంటుంది. వరద వస్తే మాత్రం అమరావతి ప్రాంతంలో నీరు చేరుతుంది. ఇది కూడా పనులకు ఆటంకంగా మారతాయి. వీటికి తోడు పండగలు, పబ్బాలు ఇలా అన్ని కలుపుకుంటూ పోతే మూడేళ్ల సమయం ఇంత పెద్ద సమయంలో పనులు పూర్తి చేయడం సాధ్యం కాకపోవచ్చన్నది ఇంజినీరింగ్ నిపుణుల అంచనా. ఏదైనా ఒక భవనం అయితే పూర్తి చేయవచ్చు కానీ.. యుద్ధ ప్రాతిపదికపై అన్ని హంగులతో బరిలోకి దిగినా ప్రకృతి ఏ మేరకు రాజధాని నిర్మాణానికి సహకరిస్తుందన్నది ఇప్పుడు అందరిలోనూ టెన్షన్ రేపుతుంది. అయితే చంద్రబాబు ఆదేశాల మేరకు టెండర్లు దక్కించుకున్న సంస్థలు వీలయినంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్న లక్ష్యంతో బరిలోకి దిగుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్థులు

భద్రాద్రి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెగడ పంచాయతీలోని రాజీవ్ నగర్ కాలనీలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. గోమ్ముగూడెం పంచాయతీ ఇసుక ర్యాంపు కి రోడ్ ని నిర్మించడం కోసం నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది రేసింగ్ కాంట్రాక్టర్లు రాత్రి పగలు తేడా లేకుండా ప్రభుత్వ భూమి లో జె సి బి మిషన్స్ ధ్వారా అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో అక్రమ తోలకాలకి అడ్డుకట్ట వేసి తగు చర్యలు తీసుకోవాల్సిన సంబధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడమ్ వలన ప్రభుత్వ భూమి,గుట్టలు అక్రమార్కులు కొల్లగొట్టడటమే గాక తవ్విన గ్రావెల్ గ్రామల నుంచి టిప్పర్ల ధ్వారా రవాణా చేస్తుండటం వల్లన పచ్చని పల్లెలలోని రోడ్లు గుంతలమయం ఔతున్నయని గ్రామస్థులు వాపోతున్నారు.. ఇక ఈ తథంగం అంతా స్థానిక రెవెన్యూ అధికారుల అండదండలతో జరగడం వల్లన రేజింగ్ కాంట్రాక్టర్ రెచ్చిపోతున్నారు అని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అంతెకాకుండ వేసవిలో ప్రజలు నీటి కోసం అల్లాడుతుంటే ఇసుకసురులు మాత్రం భగీరథ పైప్ లైన్లను తవ్వకాలకు అడ్డు వస్తున్నాయని పైపులైన్లను సైతం బద్దలు కొట్టారు.. దీంతో గ్రామాల ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్నామని ఆరోపిస్తున్నారు.

## జగన్ అష్టదిగ్భంధనం



విజయవాడ, మే 5, వైసీపీ అధినేత జగన్ కు ఇప్పుడు కష్టాలు మొదలవుతాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తి కావస్తుండటంతో ఇక జగన్ ను అన్ని రకాలుగా అష్టదిగ్భంధనం చేసే పనిలో ఉన్నారు. ఎటూ కదలకుండా కేసులు జగన్ ను చుట్టుముట్టే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. టీడీపీ కార్యకర్తలు ఎప్పటి నుంచో జగన్ అరెస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. తమ అధినేత చంద్రబాబును నాడు స్కిల్ డెవెలెప్ మెంట్ స్కామ్ కేసులో అరెస్ట్ చేసి యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో ఉంచిన ఘటనను నేటికీ మరిచిపోలేకపోతున్నారు. చిన్నా చితాకా నాయకులను అరెస్ట్ చేసినప్పటికీ, వివిధ కేసులను నమోదు చేసినప్పటికీ వారు శాంతించడం లేదు. అసలు పెద్ద చేపను పట్టుకోవాలంటూ సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్లు ఫైర్ అవుతున్నారు. దీంతో ఒక్కొక్క కేసు కూడా జగన్ మెడకు చుట్టుకునే అవకాశాలున్నాయి. మద్యం స్కామ్ కేసులో కీలక నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు జగన్ పై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన రాజ్ కసిరెడ్డి ఇచ్చిన వాంగ్మూలంతో పాటు కస్టడీలో ఆయన చెప్పిన విషయాలతో జగన్ పై కేసు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఆషామాషీగా కాకుండా పక్కా ఆధారాలతో కేసులు నమోదు చేయాలని పై నుంచి ఆదేశాలు ఉండటంతో అన్నీ ఆధారాలను తీసుకున్న తర్వాత కేసు నమోదు చేసే అవకాశముందిమరొకవైపు గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఇసుక దందాపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇసుకతో పాటు పక్కా ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలను కూడా బయటకు తీస్తున్నారు. ఇక విశాఖపట్నంలో పలు చోట్ల భూకబ్జాలకు పాల్పడిన విషయాలపై కూడా కేసులు నమోదయ్యే అవకాశాలున్నాయి. వీటన్నింటికీ సూత్రధారి జగన్ అని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. జగన్ ను అరెస్ట్ చేయాలంటే ఒక్క కేసుతో సరిపెట్టడం కంటే వరస కేసులు నమోదు చేస్తూ జైలులో నుంచి బయటకు రానివ్వకుండా చేయాలన్న ఆలోచనలో ఉండి అన్ని కేసులను కూలంకషంగా శోధించి అందుకు సంబంధించిన ఆధారాలను పకడ్బందీగా సేకరిస్తున్న పోలీసులు త్వరలోనే కేసు నమోదు చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నట్లు తెలిసింది. అందుకే ఇన్ ఛార్జుల సమావేశంలో... రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమయ్యే వరకూ వేచి ఉన్న పోలీసులు ఇప్పుడు కేసుల విషయంలో మరింత వేగం పెంచారు. లిక్కర్ స్కామ్ తో పాటు శాండ్ స్కామ్, బియ్యం అక్రమ రవాణా, భూ కబ్జాలు ఇలా అన్ని వైపుల నుంచి కార్నర్ చేసేలా నరుక్కుంటూ వస్తున్నారు. జగన్ కు కూడా ఈ సంకేతాలు అందడంతోనే ఇటీవల జరిగిన జిల్లా ఇన్ ఛార్జి సమావేశాల్లో ఫ్రీ హ్యాండ్ ఇచ్చారంటున్నారు. వారి ముందు క్యాలెండర్ కూడా పెట్టారంటున్నారు. బూత్ లెవెల్ లో నియామకాలు చేపట్టేందుకు కూడా డెడ్ లైన్ పెట్టారని, తాను బయట ఉండే అవకాశంలేదని తెలుసుకుని జగన్ ఈ రకమైన డెసిషన్ తీసుకున్నారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

## మహానాడులో అన్ని స్పెషల్సే...

### 7న భూమి పూజ

కడప, మే 5, (న్యూస్ పల్స్)ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడుపై తెలుగుదేశం పార్టీ దృష్టి సారించింది. ఈ నెల 27 నుంచి మూడు రోజులపాటు మహానాడును కడప జిల్లా కేంద్రంలో నిర్వహించాలని అధిష్ఠానం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో.. పార్టీ ఎమ్మెల్సీలు బీద రవిచంద్రా, దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణరాజు కడపకు వెళ్లి.. పలు ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు.కడప సమీపంలోని సీకే దిన్నె మండలం చెర్లోపల్లి, పబ్బాపురం గ్రామాల పరిధిలోని భూములను పార్టీ అధిష్ఠానం అనుమతితో.. మహానాడు కోసం ఎంపిక చేశారు.మహానాడు ప్రాంగణం, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్‌కు స్థలాలను ఎంపిక చేశారు. ఈ స్థలం కడపను తిరుపతి, చిత్తూరు, అనంతపురం, హైదరాబాద్ మార్గాలతో కలిపేదిగా ఉందని నేతలు చెబుతున్నారు.స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి ద్వారా భూముల యాజమానుల నుంచి నిరభ్యంతర పత్రాలు తీసుకున్నారు.శాటిలైట్ మ్యాప్ ద్వారా మహానాడుకు అవసరమైన స్థలాల వివరాలను.. నేతలకు కమలాపురం ఎమ్మెల్యే వివరించారు. మరింత స్థలం అవసరమైనా రైతుల అనుమతి తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.మహానాడు 2025కు సంబంధించి ఈ నెల 7న పనులకు భూమిపూజ నిర్వహించి, వేగంగా పూర్తి చేయాలని నేతలు నిర్ణయించారు.పార్టీలో సంస్కరణలు తీసుకురావడానికి, యువతకు ప్రాధాన్యత ఇవ్వడానికి ఈ మహానాడు వేదికగా మారే అవకాశం ఉంది. పార్టీలో యువ నాయకులకు పెద్ద పదవులు ఇవ్వడం, పార్టీ నిర్మాణంలో మార్పులు వంటి అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది.ఈ వేడుక సందర్భంగా నారా లోకేష్‌కు పార్టీలో మరింత కీలకమైన బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. కొత్త తరం నాయకత్వానికి పెద్దపీట వేయాలనే యోచనలో తెలుగుదేశం పార్టీ ఉంది.పార్టీ శ్రేణులను ఏకం చేసి.. వారిలో నూతనోత్సాహాన్ని నింపడానికి ఈ మహానాడు దోహదపడుతుందని టీడీపీ నేతలు చెబుతున్నారు.తెలుగుదేశం పార్టీ మహానాడులో వంటలు ఎప్పుడూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఈ వేడుకకు హాజరయ్యే వేలాది మంది కార్యకర్తలకు రుచికరమైన, సాంప్రదాయ వంటకాలను వడ్డిస్తారు. ప్రతి సంవత్సరం, మహానాడులో వంటల ప్రత్యేకతలు మారుతూ ఉంటాయి.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సాంప్రదాయ వంటకాలకు మహానాడులో ప్రాధాన్యత ఇస్తారు. పులిహోర, దద్దోజనం, పొంగలి, సాంబారు, రసం, కూరలు, పప్పు, పెరుగు, మజ్జిగ వంటి వంటకాలు తప్పనిసరిగా ఉంటాయి.

## సూపర్ సిక్స్ అమలు ఎప్పుడు




నెల్లూరు, మే 5, జనసేనలో చేరికలు నిలిచిపో?యాయి. గత కొద్ది రోజుల నుంచి కార్పేటర్లు మినహాయించి అదీ అవసరమైన విశాఖ వంటి ప్రాంతాలల మాత్రమే చేరికలు జరిగాయి. అంతే తప్ప ఒక స్థాయి నేతలు ఎవరూ జనసేనలో చేరకపోవడానికి కారణాలేంటన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పటయిన తొలినాళ్లలో జనసేనలో భారీ స్థాయిలో చేరికలు కొనసాగాయి. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయ భాను, కిలారు రోశయ్య తదితరులు పార్టీలో చేరారు. దీంతో ఇంకా అనేక మంది క్యూ లో ఉన్నారన్న ప్రచారం సాగింది. అయితే కొందరు నేతలు టీడీపీ వైపు వెళ్లిపోయారు. కాపు సామాజికవర్గమయినా ఆళ్ల నాని టీడీపీలో చేరిపోయారు. అయితే చేరిన వారంతా పెద్దగా యాక్టివ్ గా లేకపోవడంతో పాటు వారికి ప్రాధాన్యత కూడా దక్కడం లేదన్న అభిప్రాయం బలంగా ఏర్పడింది. జనసేనలో చేరితే అక్కడ పవన్ కల్యాణ్ వద్దకు వెళ్లాలంటే ముందు చాలా మంది నేతలను దాటుకుని వెళ్లాల్సి ఉంటుందని, కండువా కప్పే సమయంలో తప్ప మరోసారి ఆయనను కలిసే అవకాశముండదని అర్థమయింది. వైసీపీలో జగన్ తరహాలోనే ఇక్కడ కూడా ఉండటంతో రెండింటికీ పెద్ద తేడా ఏముందన్న ప్రశ్న అందరిలోనూ కలుగుతుంది. తోట త్రిమూర్తులు వంటి వారు కూడా జనసేనలోకి వస్తారని, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి పెద్దయెత్తున నేతలు వచ్చి చేరిపోతారన్న ప్రచారం చివరకు ప్రచారానికే పరిమితమయింది ఆసక్తి చూపని పవన్... కానీ చేరికలకు పవన్ కల్యాణ్ పెద్దగా ఆసక్తి కనపర్చడం లేదని తెలిసింది. నేతలు ఎక్కువయ్యే కొద్దీ అనవసర టెన్షన్ తప్ప మరొకటి ఉండదని భావించి పవన్ కల్యాణ్ చేరికలకు సుముఖంగా లేరంటున్నారు. ప్రస్తుతం సాఫీగా సాగుతున్న పార్టీలో కొత్త వారిని చేర్చుకుని తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకని ఆయన ఆలోచన చేస్తున్నారని అంటున్నారు. విశాఖ నేత అవంతి శ్రీనివాస్ జనసేనలో చేరేందుకే వైసీపీకి రాజీనామా చేసినప్పటికీ పవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో ఆయన టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఇలా అనేక మంది నేతలు ప్రయత్నించినప్పటికీ పవన్ కల్యాణ్ రెడ్ సిగ్నల్ వేయడంతోనే వారు ప్రస్తుతం వైసీపీలో కొనసాగుతున్నారని కూడా అంటున్నారు. రొకవైపు కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి బయలుదేరిందని, కేవలం అమరావతి మీదనే ఫోకస్ పెట్టడం, రాజధాని నిర్మాణానికే నిధులు కేటాయించడం, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, అందుకే జనసేన, టీడీపీలో చేరడం కంటే వైసీపీలో కొనసాగడమే మంచిదన్న ఆలోచనలో కూడా కొందరు ఉన్నారు. నేతలు అన్ని లెక్కలు వేసుకున్న తర్వాత ఇతర పార్టీలో చేరడం కంటే ఉన్న పార్టీలోనే ఉండి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చన్న భావనలో ఉన్నారని చెబుతున్నారు. మొత్తం మీద జనసేనలో చేరికలు లేవని అంటున్నారు. మరి ఏది నిజమనేది చూడాలి

## సగం ధరకే పసిడి దాణా

ఏలూరు, మే 5, పాడి రైతులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడి రైతులకు 50 శాతం రాయితీతో పోషకాలతో కూడిన పశువుల దాణా అందించనుంది.కుటుంబానికి గరిష్టంగా రెండు పెద్ద పశువులు, ఒక దూడకు 90 రోజులకు గాను 450 కేజీల దాణాను పంపిణీ చేయనుంది. రూ.1100 విలువైన 50 కేజీల దాణా బస్తాను రూ.555కే అందించనుంది. పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు.పశువుల పెంపకందారులకు పోషకాలతో దాణా అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. కిలో రూ.22.11కు కొనుగోలు చేసి రైతు సేవా కేంద్రాలు, పశు వైద్యశాలల ద్వారా రూ.11.10కే పంపిణీ చేయనుంది. 20 శాతం ప్రొటీన్ కలిగిన పశువుల దాణాను పాడిరైతులకు అందించనుంది. తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడిరైతులను ఈ లబ్ధి పొందేందుకు అర్హులుగా నిర్ణయించింది.ఒక్క కుటుంబానికి రెండు పెద్ద పశువులు, ఒక దూడకు 90 రోజులకు విడతల వారీగా 450 కిలోల దాణాను 50 శాతం రాయితీపై పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 21 లక్షల మంది పాడిరైతులకు లబ్ధి చేకూరేలా రూ.69 కోట్ల వ్యయంతో 31,067 టన్నుల దాణా పంపిణీకి ఏపీ పశు సంవర్ధక శాఖ చర్యలు చేపట్టింది.50 కిలోల పశువుల దాణా బస్తాను రూ.1,100కు కొనుగోలు చేసి రూ.555లకే పాడి రైతులకు అందజేస్తారు. రైతులకు 50 శాతం రాయితీతో దాణా పంపిణీ చేయడం వల్ల ఆర్థికంగా అదనపు భారం పడుతున్నప్పటికీ...రైతులు వేసవిలో పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు ఈ చర్యలు చేపట్టారు.పశువుల విక్రయాలు తగ్గించేందుకు, పాడి ఉత్పత్తులు పెంచేందుకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. అర్హులైన పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులు కోరారు.ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకంపై అప్డేట్ ఇచ్చింది. మే నెలలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయంగా రూ.20 వేలు అందించనుంది. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజనతో కలిపి దీనిని అమలు చేస్తారు.రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా మూడు విడతల్లో రూ.20 వేలు అందించనున్నారు. ఇందులో పీఎం కిసాన్ ద్వారా కేంద్రం రూ.6000, రాష్ట్ర ప్రభుత్వం రూ.14000 కలిపి మొత్తం రూ.20 వేలు అందించనున్నారు. ఈ ఆర్థిక సాయాన్ని మూడు విడతల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయనున్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## వన్డేలు, టీ20ల్లో టీమిండియా టాప్.. ర్యాంకులు రిలీజ్ చేసిన ఐసీసీ



ముంబై: అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజా ర్యాంకులను రిలీజ్ చేసింది. వన్డేలు, టీ20ల్లో ఇండియా టాప్ ప్లేస్ కొట్టేసింది. ఇక టెస్టు ఫార్మాట్‌లో ఆస్ట్రేలియా ఫస్ట్ ప్లేస్‌లో నిలవగా, ఇండియా నాలుగో స్థానానికి పడిపోయింది. పురుషుల క్రికెట్‌కు చెందిన వార్షిక ర్యాంకింగ్స్‌ను సోమవారం ఐసీసీ రిలీజ్ చేసింది. 2024 మే నుంచి ఆడిన మ్యాచ్‌ల ఆధారంగా ర్యాంకులను వెల్లడించారు.టెస్టుల్లో ఆస్ట్రేలియా లీడింగ్‌లో ఉన్నది. టీమ్ ర్యాంకింగ్స్‌లో ఆ జట్టు టాప్ ప్లేస్ లో ఉంది. వార్షిక పాయింట్లు 15 నుంచి 13కు తగ్గినా.. పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా 126 పాయింట్లతో అగ్రస్తానంలో నిలిచింది. బెన్ స్టోక్స్ నేతృత్వంలోని ఇంగ్లండ్ జట్టు రెండో స్థానానికి ఎగబాకింది. సౌతాఫ్రికా, ఇండియాను ఆ టీమ్ వెనక్కినెట్టింది. ఈ ఏడాది ఆడిన 4 టెస్టుల్లో ఇంగ్లండ్ మూడింటిలో విజయం సాధించింది. ఇంగ్లండ్ రేటింగ్ పాయింట్లు 113 కాగా, దక్షిణాఫ్రికా 111, ఇండియా 105 పాయింట్లతో మూడవ, నాలుగవ స్థానాల్లో ఉన్నాయి.వన్డే ర్యాంకుల్లో ఇండియా అగ్రస్థానంలో ఉన్నది. ఇటీవల ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని భారత్ గెలుచుకున్నది. రేటింగ్‌ను 122 నుంచి 124కు పెంచింది. చాంపియన్స్ ట్రోఫీ రన్నరప్ న్యూజిలాండ్ రెండో స్థానంలో ఉన్నది. ఇక ఆస్ట్రేలియా మూడో స్థానంలో ఉంది. టీ20ల్లో ఇండియానే వరల్డ్ చాంపియన్. ప్రస్తుతం మన జట్టు టాప్‌లో ఉన్నది. రెండో స్థానంలో ఉన్న ఆస్ట్రేలియా కన్నా 9 పాయింట్లు ఆధిక్యంలో భారత్ ఉన్నది. ఇంగ్లండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ జట్లు ఆ తర్వాత ర్యాంకుల్లో ఉన్నాయి.

## టైటిల్ లేకున్నా.. ఆర్‌సీబీ మ్యాచ్‌లకే కోట్లలో వ్యూస్!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. గత 17 సీజన్లు ఒక్క టైటిల్ గెలవకున్నా ఆర్‌సీబీ అభిమాన గణం ఇసుమంత కూడా తగ్గలేదు. 'ఈ సాల కప్ నమ్‌దే'అంటూ ప్రతీ సీజన్‌లో ఊరించి ఊసురుమనించినా.. ఆ జట్టుపై ఆదరణ పెరిగిందే తప్పా ఏ మాత్రం తగ్గలేదు. ఒక్క టైటిల్ గెలవలేదని ప్రత్యర్థి జట్ల అభిమానులు గేలి చేసినా.. ఆర్‌సీబీ ఫ్యాన్స్ వెనకడుగు వేయలేదు.. జెర్సీలు మార్చలేదు. ఇంకా జట్టుపై ప్రేమను పెంచుకున్నారు. ఈ విషయం మరోసారి స్పష్టమైంది.ఐపీఎల్ 2025 సీజన్‌లో జియోహాట్ స్టార్ వేదికగా ఆర్‌సీబీ మ్యాచ్‌లకే ఎక్కువ వ్యూస్ వచ్చాయి. ఐదేసి టైటిళ్లు గెలిచామని గొప్పగా చెప్పుకునే ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్‌లను కూడా ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఆర్‌సీబీ మ్యాచ్‌లను కోట్ల మంది వీక్షించారు. ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించి జియో హాట్‌స్టార్ 'క్యూములేటివ్ వ్యూస్' జాబితా ప్రకారం ఆర్‌సీబీ మ్యాచ్‌లకే రికార్డ్ వ్యూస్ వచ్చాయి.ఒక వీడియో లేదా లైవ్ స్ట్రీమ్(ప్రత్యక్ష ప్రసారాన్ని)ను మొత్తం ఎన్నిసార్లు చూశారో తెలిపే సంఖ్య. ఒక వ్యక్తి ఒక వీడియోను చాలాసార్లు చూసినా, ప్రతి వీక్షణను లెక్కిస్తారు. ఉదాహరణకు, ఒక వీడియోకు 100 క్యూములేటివ్ వ్యూస్ ఉంటే..ఆ వీడియోను ప్రజలు మొత్తం 100 సార్లు చూశారని అర్థం. ఎంత మంది యూజర్స్ అనే లెక్కతో సంబంధం లేకుండా మొత్తం వ్యూస్‌ను పరిగణలోకి తీసుకొని లెక్కిస్తారు.ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ, కేకేఆర్ మధ్య జరిగిన ఆరంభ మ్యాచ్‌కు మొత్తం 41.4 కోట్ల క్యూములేటివ్ వ్యూస్ వచ్చాయి. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఇదే రికార్డ్. ఆ తర్వాత బెంగళూరు వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌కు 37.3 క్యూములేటివ్ వ్యూస్ వచ్చాయి. ఆర్‌సీబీ వర్సెస్ ముంబై ఇండియన్స్ మ్యాచ్‌కు 34.1 వ్యూస్, ఆర్‌సీబీ వర్సెస్ సీఎస్‌కే 34 కోట్ల వ్యూస్ రాగా.. సీఎస్‌కే వర్సెస్ ముంబై మ్యాచ్‌కు 30.9 కోట వ్యూస్ మాత్రమే వచ్చాయి. జియోహాట్ స్టార్ విడుదల చేసిన టాప్-8 మ




జియో హాట్‌స్టార్ అత్యధిక క్యూములేటివ్ వ్యూస్ వచ్చిన మ్యాచ్‌లు

ఆర్‌సీబీ వర్సెస్ కేకేఆర్ - 41.4 కోట్లు.
ఆర్‌సీబీ వర్సెస్ సీఎస్కే - 37.3 కోట్లు.
ఆర్‌సీబీ వర్సెస్ ఎంఐ - 34.1 కోట్లు.
ఆర్‌సీబీ వర్సెస్ సీఎస్కే - 34 కోట్లు.
సీఎస్‌కే వర్సెస్ ఎంఐ - 30.9 కోట్లు.
ఆర్‌సీబీ వర్సెస్ పంజాబ్ కింగ్స్ - 28.8 కోట్లు.
ఎస్‌ఆర్హెచ్ వర్సెస్ ఆర్‌ఆర్ - 28.6 కోట్లు.
ఆర్‌సీబీ వర్సెస్ ఆర్‌ఆర్ - 27.9 కోట్లు.

## ఇది పీపుల్స్ కెప్టెన్ సత్తా.. 12 ఏళ్ల తర్వాత పంజాబ్ విజయం!

ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఆ జట్టు ఓటమిపాలైంది. పంజాబ్ కింగ్స్‌తో ఆదివారం ధర్మశాల వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన లక్నో 37 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ పరాజయంతో లక్నో సూపర్ జెయింట్స్ ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. మరోవైపు పంజాబ్ కింగ్స్ ఈ గెలుపుతో పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచి ప్లే ఆఫ్స్‌కు మరింత చేరువైంది.స్వింగ్ కింగ్ అర్ష్‌దీప్ సింగ్(3/16) మూడు వికెట్లతో లక్నో పతనాన్ని శాసించాడు. అర్ష్‌దీప్ సింగ్ ధాటికి లక్నో.. పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయి మూల్యం చెల్లించుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 236 పరుగులు చేసింది.ప్రభ్‌సిమ్రాన్ సింగ్(48 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్స్‌లతో 91) తృటిలో శతకం చేజార్చుకోగా.. శ్రేయస్ అయ్యర్(25 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 45) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. చివర్లో శశాంక్ సింగ్(15 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 33) మెరుపులు మెరిపించాడు.



లక్నో బౌలర్లలో ఆకాశ్ సింగ్(2/30), దిగ్వేష్ రతి(2/46) రెండేసి వికెట్లు తీయగా.. ప్రిన్స్ యాదవ్ ఓ వికెట్ పడగొట్టాడు.అనంతరం లక్నో సూపర్ జెయింట్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 199 పరుగులు మాత్రమే చేసింది. ఆయుష్ బదోని(40 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 74), అబ్దుల్ సమద్(24 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 45) పోరాడినా ఫలితం లేకపోయింది. అర్ష్‌దీప్ సింగ్ మూడు వికెట్లు తీయగా.. అజ్మతుల్లా ఒమర్జాయ్ రెండు వికెట్లు తీసాడు. మార్కో జాన్సెన్, యుజ్వేంద్ర చాహల్ చెరో వికెట్ పడగొట్టారు.ఈ గెలుపుతో 12 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత పంజాబ్.. ధర్మశాలలో విజయం సాధించింది. అంతేకాకుండా గత 11 ఏళ్లలో ఓ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ 15 పాయింట్స్ సాధించడం ఇదే తొలిసారి. మరో విజయం సాధిస్తే ఆ జట్టు ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు కానుంది. ఆ జట్టు ఇంకా మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇది శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీ వల్లే సాధ్యమైందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. మరోవైపు లక్నో 11 మ్యాచ్‌ల్లో 6 ఓడి ప్లే అవకాశాలను సంక్లిష్టంగా మార్చుకుంది. చివరి మూడు మ్యాచ్‌లకు మూడు గెలిస్తేనే ఆ జట్టు టోర్నీలో ముందడుగు వేయగలదు.

## పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారం.. ముంబై ఇండియన్స్ మాజీ క్రికెటర్ అరెస్ట్



ఐపీఎల్ ఫ్రాంచైజీ ముంబై ఇండియన్స్ మాజీ క్రికెటర్ శివాలిక్ శర్మఅరెస్ట్ అయ్యాడు. అత్యాచారం కేసులో సోమవారం అతడిని రాజస్థాన్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జోధ్‌పూర్‌కు చెందిన శివాలిక్‌పై అతడి మాజీ ప్రేయసి రేప్ కేసు పెట్టింది. దాంతో, క్రికెటర్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని అరెస్ట్ చేసి తదుపరి విచారణ వేగవంతం చేశారు.అసలేం జరిగిందంటే.. గతంలో శివాళిక్ ఒక అమ్మాయితో సన్నిహితంగా ఉండేవాడు. అయితే.. పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి శివాలిక్ తనను లోబరచుకున్నాడని.. ఆమె ఈమధ్యే స్థానిక పోలీసులను ఆశ్రయించింది. అంతేకాదు వివాహం విషయమై మాట్లాడేందుకు ఇంటికి వెళితే శివాళిక్ తల్లిదండ్రులను తనను అవమానించారని తన ఫిర్యాదులో వివరించింది.'శివాళిక్‌పై నమోదైన అత్యాచారం కేసు వివరాలను అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆనంద్ రాజ్‌పురోహిత్ మీడియాకు వెల్లడించాడు. క్రికెటర్ శివాలిక్ చేతిలో మోసపోయిన అమ్మాయి ఉండేది జోధ్‌పూర్‌లోని భగస్థానిలో. ఇద్దరికీ 2023 ఫిబ్రవరిలో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారడంతో ఇద్దరూ జంటగా తిరిగారు. ఆమెను కచ్చితంగా పెళ్లి చేసుకుంటానని శివాలిక్ నమ్మబలికాడు. ఈ క్రమంలోనే ఆమెతో శారీరక సంబంధం పెట్టుకున్నాడు.తీరా.. నిశ్చితార్థం అనంతరం వివాహం చేసుకునేందుకు వెనుకాడాడు. తనకు ఆవిడను పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదని తెగేసి చెప్పాడు. అతడి అమ్మానాన్న కూడా బాధితురాలిని సూటిపోటీ మాటలతో వేధించారు. అంతేకాదు ఆమెతో శివాళిక్‌కు జరిగిన పెళ్లి చూపులను కూడా 2024 ఆగస్టులో రద్దు చేసుకున్నారు. దాంతో, గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆ అమ్మాయి పోలీసులను ఆశ్రయించింది' అని ఏసీపీ తెలిపాడు.బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అయిన శివాలిక్ ముంబై ఇండియన్స్ స్క్వాడ్‌లో సభ్యుడు. 2024 వేలంలో అతడిని రూ.20 లక్షలకు ముంబై ఫ్రాంచైజీ కొన్నది. అయితే.. ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. రంజీల్లో మాత్రం 18 మ్యాచ్‌లు ఆడాడంతే. లిస్ట్ ఏలో 13, దేశవాళీ టీ20ల్లో 19 మ్యాచ్‌లు ఆడాడు. చివరిసారిగా శివాలిక్ 2025 జనవరిలో వడోదర తరఫున రంజీ మ్యాచ్‌లో బరిలోకి దిగాడు.

## జస్‌ప్రీత్ బుమ్రా కెప్టెన్సీపై వేటు.. ఆ కుర్రాడికి బంపరాఫర్!

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను టెస్ట్ వైస్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రోహిత్ శర్మకు డిప్యూటీగా వ్యవహరిస్తున్న బుమ్రా.. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత జట్టును అద్భుతంగా నడిపించాడు. ఈ పర్యటనలోని తొలి మ్యాచ్‌తో పాటు ఆఖరి మ్యాచ్‌కు రోహిత్ శర్మ దూరంగా ఉన్న విషయం తెలిసిందే. ఈ రెండు మ్యాచ్‌ల్లో బుమ్రా వైస్ కెప్టెన్సీ హోదాలో టీమిండియాకు సారథిగా వ్యవహరించాడు.ఈ సిరీస్‌లో 32 వికెట్లతో బుమ్రా దుమ్మురేపాడు. కానీ బ్యాటింగ్ వైఫల్యంతో టీమిండియా ఈ సిరీస్‌ను కోల్పోయి డబ్ల్యూటీసీ ఫైనల్ చేరలేకపోయింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆఖరి మ్యాచ్‌లో వెన్ను గాయానికి గురైన బుమ్రా.. సుదీర్ఘ కాలం భారత జట్టుకు దూరమయ్యాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లు ఆడలేదు. ప్రస్తుతం బుమ్రా పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించి ఐపీఎల్‌లో దుమ్మురేపుతున్నాడు. ముంబై ఇండియన్స్ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు.ఐపీఎల్ 2025 సీజన్



ముగిసిన అనంతరం టీమిండియా.. ఐదు టెస్టుల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనకు రోహిత్ శర్మ వెళ్లడంపై సందేహాలు నెలకొన్నాయి. ఒకవేళ రోహిత్ శర్మ దూరమైతే.. వైస్ కెప్టెన్సీ హోదాలో బుమ్రాను జట్టును నడిపించాల్సి ఉంటుంది. కానీ బుమ్రా గాయాల చరిత్ర నేపథ్యంలో అతన్ని లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావించినట్లు తెలుస్తోంది. ఒకవేళ రోహిత్ శర్మ ఈ పర్యటనకు వెళ్లినా.. వైస్ కెప్టెన్‌గా బుమ్రాకు బదులు మరో ఆటగాడిని ఎంపిక చేయాలని అజిత్ అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ భావిస్తున్నట్లు ఓ నేషనల్ మీడియా వెబ్‌సైట్ పేర్కొంది.వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా ఈ ఐదు టెస్టుల్లో రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉండే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే అన్ని మ్యాచ్‌లు ఆడే ఆటగాళ్లనే లీడర్‌షిప్ గ్రూప్‌లోకి తీసుకోవాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. 'ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడే ఆటగాడికి టెస్ట్ వైస్ కెప్టెన్సీ ఇవ్వాలనుకుంటున్నాం. బుమ్రా ఐదు మ్యాచ్‌లు ఆడే అవకాశం లేదు. కాబట్టి విభిన్నమైన మ్యాచ్‌లకు విభిన్న ఆటగాళ్లకు డిప్యూటీ బాధ్యతలు అప్పగించాలనుకోవడం లేదు.'అని ఓ బీసీసీఐ అధికారి తెలిపినట్లు సదరు వెబ్‌సైట్ పేర్కొంది.టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్సీ బాధ్యతల కోసం శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్ పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. యువ ఆటగాళ్లకు ఈ బాధ్యతలు అప్పగించాలనే యోచనలో బోర్డు ఉన్నట్లు సమాచారం. ఐపీఎల్‌లో శుభ్‌మన్ గిల్.. గుజరాత్ టైటాన్స్ జట్టును అద్భుతంగా నడిపిస్తున్నాడు. రిషభ్ పంత్.. లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు సారథ్యం వహిస్తున్న విషయం తెలిసిందే.

## ఆ ముగ్గురు చాలా టఫ్.. నేను ఎదుర్కొన్న కష్టమైన బౌలర్లు వీళ్లే..!

ప్రపంచ క్రికెట్‌లో రికార్డుల వీరుడిగా పేరొందిన విరాట్ కోహ్లీఐపీఎల్ 18వ ఎడిషన్‌లో దంచికొడుతున్నాడు. వరల్డ్ క్లాస్ బౌలర్లను సైతం ఉతికేస్తూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఖీఅః)ను ప్లే ఆఫ్స్ దిశగా అడుగులేయిస్తున్నాడు. సమయాన్ని బట్టి గేర్ మార్చి ఆడుతున్న విరాట్ ఐపీఎల్‌లో బౌలర్లకు కొరకరాని కొయ్యగా మారాడు. అలాంటిది తనను అంతర్జాతీయ క్రికెట్‌లో భయపెట్టిన బౌలర్లు ఉన్నారంటున్నాడు కోహ్లీ. ఈ విషయాన్ని



అతడు ఆర్సీబీ బోల్డ్ డైరీస్‌లో ఈమధ్యే వెల్లడించాడు.ఐపీఎల్ 18వ సీజన్‌లో రెచ్చిపోయి ఆడుతున్న విరాట్ కోహ్లీ చిట్‌చాట్‌లో భాగంగా ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. మీరు ఎదుర్కొన్న కష్టమైన బౌలర్ ఎవరు అనే ప్రశ్నకు అతడు మూడు సమాధానాలు చెప్పాడు. అవును.. మూడు ఫార్మాట్లలో తనకు ముగ్గురు సవాల్ విసిరారని చెప్పాడీ రన్ మెషీన్. 'నా సుదీర్ఘ కెరియర్‌లో ఎందరో బౌలర్లు నాకు సవాల్ విసిరారు.అయితే.. వాళ్లలో కొందరు మాత్రమే నన్ను చాలా ఇబ్బంది పెట్టారు. కొన్నిసార్లు భయపెట్టారు కూడా. టెస్టుల విషయానికొస్తే ఇంగ్లండ్ వెటరన్ జేమ్స్ అండర్సన్(ఏజీఎవబ ంనిటవతీబనీని) బౌలింగ్‌ను ఎదుర్కోవడం కష్టంగా అనిపించేది. టీ20ల్లో సునీల్ నరైన్ చాలా టఫ్ బౌలర్. 15 ఏళ్లుగా అతడిని గమనిస్తున్నా. కానీ, ఇప్పటికీ అతడి బౌలింగ్ నాకు అంతుచిక్కడం లేదు. ఇక వన్డేల్లో శ్రీలంక దిగ్గజం లసిత్ మలింగ, అఫ్గనిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్‌లను ఎదుర్కోవడం కష్టంగా తోచేది' అని కోహ్లీ తెలిపాడు.ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడైన విరాట్ కోహ్లీ నిరుడు వరల్డ్ కప్ విజేతగా పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. అయితే.. ఐపీఎల్‌లో మాత్రం కొనసాగుతున్నాడు. ఆర్సీబీకి తొలి ఐపీఎల్ టైటిల్ అందించాలనే కసితో ఆడుతున్న కోహ్లీ.. 18వ ఎడిషన్ 11 మ్యాచుల్లో 505 పరుగులు చేశాడు. ఇందులో 7 అర్ధ శతకాలు ఉన్నాయి. విరాట్‌తో పాటు టాపార్డర్, బౌలర్లు నిలకడగా రాణిస్తుండడంతో బెంగళూరు 8 విజయాలతో పాయింట్ పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది.


# కార్బైడ్ తో పండిన మామిడిపండును గుర్తించటం ఎలా? తెలుసుకోండి!



వేసవికాలం వచ్చిందంటే ప్రతి ఒక్కరి మామిడి పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే మామిడి పండ్లను తినేవాళ్లు ఆ మామిడి పండ్లు సహజసిద్ధంగా పండినవా లేక కృత్రిమ రసాయన కార్బైడ్ తో పండించిన మామిడి పండ్లా అనేది కచ్చితంగా తెలుసుకోవాలి. కార్బైట్ తో పండించిన మామిడి పండ్లు ఏమాత్రం ఆరోగ్యానికి మంచిది కాదు. రసాయనాలతో పండించిన మామిడి పండ్లు మన ఆరోగ్యం పైన ప్రభావాన్ని చూపిస్తాయి. కార్బైడ్ తో పండిన మామిడి పండ్లు డేంజర్ క్యాన్సర్ కారకాలుగా కూడా మారే ప్రమాదం ఉంటుంది. కనుక కార్బైడ్ తో పండించిన మామిడి పండ్లను తినకూడదు. ఇక బయట మామిడి పండ్లు కొనేవాళ్లు ఆ మామిడి పండ్లు కార్బైడ్ తో పండించినవా లేక సహజంగా పండినవా అనేది తెలుసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటే మామిడిపండు ఏవిధంగా పండిందో అర్థం చేసుకోవచ్చు. కార్బైడ్ మామిడికి, సహజంగా పండిన మామిడికి తేడా ఇదే కార్బైడ్ తో పండించిన మామిడిపండ్లు, పండు మొత్తం ఒకే రంగులో, అక్కడక్కడ ఆకుపచ్చని, నల్లని మచ్చలతో ఉంటుంది. అదే సహజసిద్ధంగా పండిన పండు కాస్త ఎరుపు, పసుపు రంగు కలిసిన మిక్స్ కలర్లో కనిపిస్తుంది. సహజంగా పండిన మామిడిపండ్లను నొక్కితే చాలా సాఫ్ట్ గా, పండిన వాసనతో కమ్మగా అనిపిస్తుంది. అదే కార్బైడ్ తో పండిన మామిడిపండు అంత సాఫ్ట్ గా ఉండదు. వాసన కూడా పండు వాసన రాదు. కార్బైడ్ తో పండిన పండును ఇలా గుర్తించొచ్చు కార్బైడ్ ఉపయోగించి పండించిన మామిడి పండ్లను నీళ్లలో వేస్తే అవి నీటిలో తేలుతాయి. అదే సహజసిద్ధంగా పండిన పండ్లు అయితే నీళ్లలో మునుగుతాయి. సహజమైన మామిడి పండు కుండే మృదుత్వం, కార్బైడ్ తో పండించిన పండుకు అస్సలు ఉండదు. కార్బైడ్ తో పండించిన మామిడిపండు లోపల పండదు. లోపల తెల్లగానే కనిపిస్తూ పులుపుదనం వస్తుంది. కానీ నాచురల్ గా పండిన మామిడిపండు లోపల ఎర్రగా కనిపిస్తుంది. సహజంగా పండిన పండు ఇలా ఉంటుంది నేచురల్ పండు తినడానికి కూడా తియ్యగా ఉంటుంది. పులుపుదనం అసలే ఉండదు. సహజంగా పండిన మామిడి పండులో రసం ఎక్కువగా వస్తుంది. తినడానికి చాలా స్వీట్ గా ఉంటుంది. కార్బైడ్ తో పండిన మామిడి పండ్లు పెద్దగా రసం రాదు. అలాగే అంత స్వీట్ గా కూడా ఉండదు. పండు రంగును, పండు స్వభావాన్ని చూసే కార్బైడ్ తో పండిందా? లేక న్యాచురల్ గా పండిందా అనేది తెలుసుకోవచ్చు. కనుక మామిడి పండ్లు తినేవారు ఈ విషయాలను గుర్తు పెట్టుకొని నాచురల్ పండ్లని ఎంపిక చేసుకొని తినండి.

# మహిళల్లో ఫ్యాటీ లివర్ సమస్య... ఈ లక్షణాలుంటే అలెర్ట్!

మనిషి శరీరంలో కాలేయం ఒక ముఖ్యమైన అవయవం. కాలేయం మన జీవక్రియను వేగవంతం చేయడంతో పాటు రక్తాన్ని శుద్ధిచేసి మనం ఆరోగ్యంగా ఉండడానికి దోహదం చేస్తుంది. మన జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి కూడా కాలేయమే కీలకం. అటువంటి కాలేయం ప్రస్తుతం ప్రమాదంలో పడుతుంది. మన సొసైటీలో కాలేయ సమస్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. మహిళల్లో ఫ్యాటీ లివర్ సమస్య ముఖ్యంగా మహిళల్లో ఫ్యాటీ లివర్ కేసులు పెరుగుతున్నాయి. ఫ్యాటీ లివర్ తోపాటు లివర్ సిర్రోసిస్, లివర్ ఇన్ఫెక్షన్, లివర్ ఫెయిల్యూర్ వంటి అనేక సమస్యలు కూడా ప్రస్తుతం మహిళలను ఇబ్బంది పెడుతున్నాయి. అయితే ఈ ఫ్యాటీ లివర్ సమస్య వచ్చినప్పుడు కచ్చితంగా కొన్ని లక్షణాలు కనబడతాయి. ఆ లక్షణాలు కనబడితే మహిళలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంటుంది. తక్షణం వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. బాగా అలసిపోతున్నారా? మరి ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి కనిపించే లక్షణాలు ఏమిటో తెలుసుకుందాం. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారు చిన్న చిన్న పనులకే అలసిపోతారు. చిన్న పని చేసినా అలసిపోయినట్టుగా భావిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల్ని సంప్రదించాలి. ఇది ఫ్యాటీ లివర్ సమస్యకు సంకేతం కావచ్చు. ఈ లక్షణాలు ఉంటే ఫ్యాటీ లివర్ ఉన్నట్టే ఎవరైతే ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడతారో సరిగ్గా భోజనం చేయరు. కడుపులో వికారం వంటి సమస్యలతో ఇబ్బంది పడతారు. కొన్ని కొన్ని సార్లు వాంతులు అవడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. విపరీతంగా కాళ్ల వాపులు వస్తాయి. శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోవడం వల్ల శరీర అవయవాలలో నీరు చేరి కాళ్లు , పాదాలు వాపుకు గురవుతాయి. ఈ లక్షణాలు కూడా ఫ్యాటీ లివర్ తోనే వస్తాయి. 5 శరీరంలో ఈ మార్పులు ఫ్యాటీ లివర్ సంకేతాలు ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారి మూత్రం రంగు మారుతుంది. తరచుగా మూత్రం పసుపు రంగులో కనిపిస్తే కచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి. ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే కడుపుకు దిగువ భాగంలో భరించలేని విధంగా నొప్పి ఉంటుంది. ఎవరైతే ఈ నొప్పితో బాధపడతారో వారు వైద్యుడిని సంప్రదించాలి. తగిన పరీక్షలు చేయించుకోవాలి. ఇక చర్మసమస్యలు, కాళ్లు, చేతుల సమస్యలు, నొప్పులు ఉంటే కూడా ఫ్యాటీ లివర్ సమస్య అయ్యే అవకాశం లేకపోలేదు. పచ్చకామెర్లు, ఈ సమస్యలు ఫ్యాటీ లివర్ తోనే కళ్ళు, చర్మం పచ్చ రంగులోకి మారడం, పచ్చకామెర్లు లక్షణాలు కనిపించడం కూడా ఫ్యాటీ లివర్ సంకేతాలు. అంతేకాదు చేతి గోళ్ళు, కాళ్ళ గోళ్ళు రంగు మారడం, గోళ్ళ మీద తెలుపు, పసుపు రంగులో మచ్చలు రావడం, ఒళ్ళు నొప్పులు, నడిచేటప్పుడు అసౌకర్యం కలగడం ఫ్యాటీ లివర్ సమస్యతోనే వచ్చి ఉండవచ్చు. కనుక పైన పేర్కొన్న లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి లివర్ ఆరోగ్యాన్ని కచ్చితంగా చెక్ చేయించుకోవాలి.



# జుట్టు రాలిపోకుండా ఆరోగ్యంగా ఒత్తుగా పెరగాలంటే ఇలా చేయాల్సిందే!




జుట్టు రాలే సమస్య ఇప్పుడు ప్రస్తుతం ప్రతి ఒక్కరిని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య. ఒక మనిషి అందాన్ని ఇనుమడింపజేసేది జుట్టు. జుట్టు లేకపోతే ఎంత అందంగా ఉన్న మనిషి అయినా అంద విహీనంగా కనిపిస్తారు. అంతేకాదు జుట్టు ఆరోగ్యం సదరు మనిషి ఆరోగ్యాన్ని కూడా స్పష్టంగా అర్థమయ్యేలా చెబుతుంది. ఇప్పుడు వేసవి కాలంలో చాలామంది జుట్టు రాలిపోతుందని తెగ బాధపడ ుతు న్నారు. ఈ నీళ్ళతో జుట్టు బలోపే తం అటువంటివారు జుట్టు రాలకుండా దృఢంగా ఆరోగ్యంగా పెరగడం కోసం కొన్ని చిట్కాలను పాటిస్తే మంచిది. ఆ చిట్కాల విష యానికి వస్తే బియ్యం కడిగిన నీళ్లు జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి. బియ్యం కడిగిన నీళ్లలో జుట్టు కోసం కావలసిన ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తలకు అప్లై చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. దీంతో జుట్టు రాలే సమస్య తగ్గుతుంది ఉల్లిపాయ రసాన్ని తలకు అప్లై చేయడం వల్ల కూడా జుట్టు రాలే సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. ఉల్లిపాయ రసం జుట్టుకుదురులను బలోపేతం చేస్తుంది. దీనిలో జుట్టుకి కావలసిన పోషకాలు మెండుగా ఉండడం వల్ల ఇది కొత్త జుట్టు వచ్చేలాగా కూడా చేస్తుంది. ఇది అప్లై చేస్తే ,మంచి ఫలితం జుట్టు రాలుతున్న సమస్యను ఎదుర్కొంటున్న వాళ్ళు కలబంద గుజ్జును జుట్టుకు అప్లై చేయడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కలబంద గుజ్జును జుట్టుకు అప్లై చేసుకుంటే జుట్టు రాలే సమస్యకు చెక్ పెట్టడంతో పాటు, జుట్టును బలంగా ఆరోగ్యంగా పెరిగేలా చేయవచ్చు. జుట్టు రాలటం తగ్గాలంటే ఇలా చెయ్యాలి మెంతులు కూడా జుట్టు రాలే సమస్యకు ఒక మంచి పరిష్కారంగా చెప్పవచ్చు. మెంతులను రాత్రి నీళ్లలో నానబెట్టి తెల్లవారుజామున దానిని మిక్సీలో వేసి పేస్ట్ లా చేసి ఈ పేస్ట్ ను తలకు అప్లై చేసుకుని గంట తర్వాత తలస్నానం చేస్తే మంచిది. ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. కుదుళ్లకు బలం పెరుగుతుంది. కీలకమైన వీటిని మర్చిపోయి ఉంటారు ఇది వాడి చూడండి.. జుట్టు ఆరోగ్యం జుట్టు రాలే సమస్య తగ్గాలని, జుట్టు ఆరోగ్యంగా పెరగాలని కోరుకునేవారు బెండకాయలను మెత్తగా దంచి, కొన్ని ఫ్లాక్స్ సీడ్స్, కొన్ని బియ్యం వేసి, అందులో కొద్దిగా నీరు వేసి ఉడకబెట్టి చిక్కగా అయిన ఆ రసాన్ని ఓ గిన్నెలోకి తీసుకొని అందులో కొబ్బరి నూనె కానీ ఆల్మండ్ నూనె కానీ కలిపి తలకు అప్లై చేసుకోవడం వల్ల జుట్టు రాలడం తగ్గి, జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. ఈ చిట్కాలు ఎవరైతే పాటిస్తారో వారికి జుట్టు రాలే సమస్య నుంచి కొంతమేర ఉపశమనం తప్పక లభిస్తుంది.

# ఒత్తిడితో మధుమేహం ముప్పు.. రెండింటి మధ్య సంబంధం ఏమిటి?

మన ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి  డయాబెటిస్ (మధుమేహం) రెండు చాలా సాధారణ సమస్యలు. ఇవి రెండూ వేర్వేరు ఆరోగ్య పరిస్థితులు అయినప్పటికీ, వీటి మధ్య ఒక బలమైన అనుబంధం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే, ఒత్తిడి నిజంగా డయాబెటిస్‌ను పెంచుతుందా? వీటి మధ్య నిజంగా అనుబంధం ఉందా? ఈ వ్యాసంలో మనం ఒత్తిడికి, డయాబెటిస్‌కు మధ్య ఉన్న సంబంధాన్ని వివరిద్దాం.. ఒత్తిడి అంటే ఏమిటి? ఒత్తిడి అనేది మన శరీరం ఏదైనా సవాలును, ప్రమాదాన్ని లేదా మార్పును ఎదుర్కొన్నప్పుడు దాని ప్రతిస్పందన. ఇది శారీరకంగా, మానసికంగా ప్రభావితం చేస్తుంది. స్వల్పకాలిక ఒత్తిడి కొన్నిసార్లు సహాయకరంగా ఉంటుంది (ఉదాహరణకు, ఒక పరీక్షకు లేదా ప్రెజెంటేషన్‌కు సిద్ధం కావడానికి). కానీ దీర్ఘకాలిక ఒత్తిడి (అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది, వాటిలో డయాబెటిస్ ఒకటి. డయాబెటిస్ అంటే ఏమిటి? డయాబెటిస్ అనేది శరీరంలోని రక్తంలో చక్కెర (గ్లూకోజ్) స్థాయిలు అసాధారణంగా పెరిగే ఒక దీర్ఘకాలిక వ్యాధి. మన శరీరం ఇన్సులిన్ అనే హార్మోన్‌ను సరిగా ఉత్పత్తి చేయలేకపోవడం లేదా దాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోలేకపోవడం వల్ల ఇది జరుగుతుంది. గ్లూకోజ్ అనేది మన శరీరానికి శక్తిని అందించే ముఖ్యమైన వనరు. రక్తంలో అధిక గ్లూకోజ్ స్థాయిలు కాలక్రమేణా గుండె, మూత్రపిండాలు, కళ్ళు మరియు నరాల వంటి అవయవాలకు హాని కలిగిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ అనేది జీవనశైలి, ఆహారం మరియు జన్యుపరమైన కారణాలతో దగ్గరి సంబంధం కలిగి ఉంటుంది. ఒత్తిడికి, డయాబెటిస్‌కు మధ్య ప్రత్యక్ష సంబంధం: ఒత్తిడి శరీరంలోని హార్మోన్ల స్థాయిలను ప్రభావితం చేయడం ద్వారా డయాబెటిస్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఒత్తిడికి గురైనప్పుడు, మన శరీరం కార్టిసోల్, అడ్రినాలిన్ (ఎపినెఫ్రిన్) వంటి 'స్ట్రెస్ హార్మోన్లను' విడుదల చేస్తుంది. ఈ హార్మోన్లు శరీరాన్ని 'పోరాటం లేదా పలాయనం' మోడ్‌కు సిద్ధం చేస్తాయి. స్ట్రెస్ హార్మోన్లు, ముఖ్యంగా కార్టిసోల్, కాలేయాన్ని ఎక్కువ గ్లూకోజ్‌ను రక్తంలోకి విడుదల చేయడానికి ప్రేరేపిస్తాయి. ఇది శరీరం తక్షణ శక్తిని ఉపయోగించుకోవడానికి సహాయపడుతుంది.' ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది: కార్టిసోల్ మరియు ఇతర స్ట్రెస్ హార్మోన్లు కండరాలు మరియు కణాలు ఇన్సులిన్‌కు తక్కువగా ప్రతిస్పందించేలా చేస్తాయి. అంటే, రక్తంలో గ్లూకోజ్‌ను కణాలలోకి పంపడానికి ఎక్కువ ఇన్సులిన్ అవసరం అవుతుంది. డయాబెటిస్ లేనివారిలో, శరీరం అదనపు గ్లూకోజ్‌ను నియంత్రించడానికి ఎక్కువ




ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తుంది. కానీ, దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల ఈ ప్రతిస్పందన కొనసాగితే, ప్యాంక్రియాస్ (క్లోమగ్రంథి) అలసిపోయి, తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోవచ్చు లేదా కణాలు ఇన్సులిన్‌కు పూర్తిగా నిరోధకతను పెంచుకోవచ్చు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి దారితీస్తుంది మరియు టైప్ 2 డయాబెటిస్‌కు కారణమవుతుంది. ఇప్పటికే డయాబెటిస్ ఉన్నవారికి, ఒత్తిడి వల్ల విడుదలయ్యే స్ట్రెస్ హార్మోన్లు వారి రక్తంలో చక్కెర స్థాయిలను అకస్మాత్తుగా పెంచుతాయి, ఇది డయాబెటిస్‌ను నియంత్రించడం చాలా కష్టతరం చేస్తుంది. ఒత్తిడికి, డయాబెటిస్‌కు మధ్య పరోక్ష సంబంధం: ఒత్తిడి మన జీవనశైలి అలవాట్లను మార్చడం ద్వారా డయాబెటిస్‌ను పరోక్షంగా కూడా ప్రభావితం చేస్తుంది. ఒత్తిడిలో ఉన్నప్పుడు, చాలా మంది అనారోగ్యకరమైన అలవాట్లకు బానిసలవుతారు. ముఖ్యంగా అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం. అధిక చక్కెర లేదా కొవ్వు పదార్థాలు తినడం. శరీరానికి వ్యాయామం లేకపోవడం. ఒత్తిడి లేదా అలసట కారణంగా శారీరక శ్రమను తగ్గించడం. సరిగా నిద్రపోకపోవడం . ఒత్తిడి నిద్రలేమికి దారితీస్తుంది, ఇది ఇన్సులిన్ సున్నితత్వాన్ని తగ్గిస్తుంది. ధూమపానం ,మద్యపానం అలవాట్లు. ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఈ అలవాట్లకు బానిసలవుతుంతారు. డయాబెటిస్ ఉన్నవారు ఒత్తిడిలో ఉన్నప్పుడు మందులు తీసుకోవడం లేదా రక్తంలో చక్కెరను పరీక్షించుకోవడం నిర్లక్ష్యం చేయవచ్చు. ఈ అలవాట్లన్నీ బరువు పెరగడానికి, ఇన్సులిన్ నిరోధకత పెరగడానికి, చివరికి టైప్ 2 డయాబెటిస్‌కు దారితీయడానికి కారణమవుతాయి. ఒత్తిడి డయాబెటిస్‌కు ఒక కారణం కావచ్చు, లేదా ఇప్పటికే ఉన్న డయాబెటిస్‌ను మరింత తీవ్రతరం చేయవచ్చు. దీర్ఘకాలిక ఒత్తిడి శరీరంలో హార్మోన్ల అసమతుల్యతను సృష్టించి, ఇన్సులిన్ నిరోధకతను పెంచుతుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. అంతేకాకుండా, ఒత్తిడి అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లకు దారితీసి, డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది లేదా డయాబెటిస్ నియంత్రణను కష్టతరం చేస్తుంది. అందువల్ల, డయాబెటిస్‌ను నివారించడానికి లేదా నిర్వహించడానికి ఒత్తిడిని సరిగ్గా నిర్వహించడం చాలా ముఖ్యం. యోగా, ధ్యానం, వ్యాయామం, సరైన నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం, అవసరమైతే మానసిక నిపుణుల సహాయం తీసుకోవడం వంటివి ఒత్తిడిని తగ్గించుకోవడానికి సహాయపడతాయి. ఆరోగ్యకరమైన జీవితం కోసం ఒత్తిడి నిర్వహణను మన దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ముఖ్యం..



# సినిమా



## టాలీవుడ్ లో కన్నడ భామల డిమాండ్

హీరోయిన్ శ్రీనిధి శెట్టి కి ఎంతో టాలెంట్ ఉంది. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల్లో హీరోయిన్ గా నటించి అందరికీ పరిచయమైంది శ్రీనిధి. కానీ ఆ సినిమాలు హీరో పాత్ర ప్రధానంగా తెరకెక్కడంతో శ్రీనిధి శెట్టి కేవలం గ్లామర్ పాత్రకే పరిమితమైంది. కెజిఎఫ్ సినిమాల్లో నటించడం ద్వారా శ్రీనిధికి పాన్ ఇండియా స్థాయిలో అటెన్షన్ అయితే వచ్చింది కానీ స్టార్‌డమ్ మాత్రం రాలేదు. కానీ రీసెంట్ గా తెలుగులో శ్రీనిధి చేసిన హిట్3 సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో ఆ సినిమా అమ్మడికి మంచి స్టార్ డమ్‌ను తెచ్చి పెట్టింది. హిట్3 సక్సెస్ తో శ్రీనిధి తెలుగులో బిజీ అయ్యే అవకాశాలు పుష్కలంగానే కనిపిస్తున్నాయి. అయితే ఇక్కడో ఇంట్రెస్టింగ్ విషయముంది. కన్నడ సినిమా నుంచి వచ్చిన రష్మిక మందన్నా, శ్రీలీల తమ కెరీర్ ను కన్నడలోనే మొదలుపెట్టారు కానీ ఎప్పుడైతే తెలుగు సినిమాలు చేశారో అప్పట్నుంచి వారికి విపరీతమైన స్టార్‌డమ్ వచ్చి ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీ అయ్యారు. రష్మిక, శ్రీలీల ప్రస్తుతం బాలీవుడ్ లో కూడా తమ సత్తా చాటుతున్నారు. రీసెంట్ టైమ్ లో సప్త సాగారాలు దాటి ఫ్రాంచైజ్ సినిమాలతో సక్సెస్ అందుకున్న రుక్మిణి వసంత్ కూడా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న డ్రాగన్ సినిమాలో ఛాన్స్ కొట్టేసింది. డ్రాగన్ మూవీ షూటింగ్ కూడా పూర్తవకముందే రుక్మిణి డిమాండ్ టాలీవుడ్ లో బాగా పెరిగింది. దీంతో ఇప్పుడు శ్రీనిధి శెట్టి కూడా కన్నడ లో కెరీర్ ను స్టార్ట్ చేసి తెలుగులో స్టార్‌డమ్ అందుకున్న హీరోయిన్ల లిస్ట్ లో చేరింది. ఇక శ్రీనిధి విషయానికొస్తే ఆమె మధ్యలో కోబ్రా అనే తమిళ సినిమా చేసింది, కానీ అది శ్రీనిధికి అనుకున్న గుర్తింపు ఇవ్వలేదు. మూడేళ్ల తర్వాత ఆమె హిట్3తో తిరిగి సిల్వర్ స్క్రీన్ పై మెరిసి మంచి హిట్ తో పాటూ భారీ గుర్తింపును కూడా అందుకుంది. హిట్3 రిలీజ్ కు ముందే ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటూ సోషల్ మీడియాలో ఎంతోమందిని ఎట్రాక్ట్ చేసిన శ్రీనిధి గురించి అందరూ డిస్కస్ చేసుకున్నారు. హిట్3 సక్సెస్‌తో






## హిట్ 3 బాక్సాఫీస్.. నాని నిరూపించాడుగా..

థియేటర్స్ కు ఆడియన్స్ రావడం లేదు.. సినిమాలు చూసేందుకు ఇంట్రెస్ట్ చూపించడం లేదు.. ఇవి ఎప్పటి నుంచో వినిపిస్తున్న మాటలు.. కానీ ఆడియన్స్ థియేటర్స్ కు వెళ్లడం లేదన్న మాట నిజం కాదనే చెప్పాలి. ఎందుకంటే ఇప్పటికే పలు సినిమాలు భారీ వసూళ్లను రాబట్టాయి. జనాలు వెళ్లకపోతే అది పాజిబుల్ కాదు కదా.. కాబట్టి కంటెంట్ ఉన్న సినిమాలు.. థియేటర్స్ లో రిలీజ్ అయితే సినీ ప్రియులు కచ్చితంగా వెళ్తారు. కానీ థియేటర్స్ కు జనాలు రావట్లేదని అందరి మదిలో ఉండిపోయింది. అదే సమయంలో నేచురల్ స్టార్ నాని.. ఇప్పుడు థియేటర్స్ లో ఓ రేంజ్ లో సందడి చేస్తున్నారు. తన లేటెస్ట్ మూవీ హిట్ 3: థర్డ్ కేస్ తో మెప్పిస్తున్నారు. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఆ సినిమాలో అర్జున్ సర్కార్ రోల్ లో దుమ్ముదులిపేశారు. క్లాస్ గా కనిపిస్తూనే వైలెంట్ యాక్షన్ తో అలరించారు. అలా ఇప్పుడు వరుసగా నాలుగో హిట్ ను సొంతం చేసుకున్నారు. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం చిత్రాలతో విజయాలు అందుకోగా.. ఇప్పుడు హిట్ ట్రాక్ కంటిన్యూ చేశారు. అదే సమయంలో హిట్ 3 మూవీ అటు బుకింగ్స్ పరంగా, కలెక్షన్స్ పరంగా అదరగొడుతోంది. కేవలం నాలుగు రోజుల్లోనే కొన్ని ఏరియాలు ప్రాఫిట్ జోన్ లోకి వచ్చాయి. మరికొన్ని ఏరియాల్లో ఆల్రెడీ బ్రేక్ ఇవెన్ అయింది. ఇంకొన్ని ప్రాంతాల్లో లో 70% పైగా రికవరీ సాధించిన హిట్ మూవీ.. ఇప్పుడు దూసుకుపోతోంది. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్ గా హిట్ 3 మూవీ రూ.100 కోట్లు వసూలు చేసినట్లు



ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో ఫస్ట్ వీకెండ్ లోనే మైల్ స్టోన్ అందుకుని సినిమా సత్తా చాటిందని చెప్పాలి. ఫుల్ రన్ లో భారీ ఫిగర్స్ ను నమోదు చేసేలా ఉందని అర్థమవుతోంది. రూ.200 కోట్ల క్లబ్ లోకి ఎంట్రీ ఇవ్వనుందని చెబుతున్నారు. ఫుల్ రన్ లో హిట్ -3 ఫుల్ రేంజ్ ప్రాఫిట్ మూవీగా నిలుస్తుందని ట్రేడ్ పండితులు అభిప్రాయపడుతున్నారు. సమ్మర్ లో టాలీవుడ్ లో ఎట్టకేలకు హిట్ పడిందని చెప్పాలి. దీంతో నాని ఫ్యాన్స్ తెగ రెస్పాండ్ అవుతున్నారు. నాని రేంజ్ అంటే అది అని చెబుతున్నారు. మరోసారి మోస్ట్ బ్యాంకబుల్ స్టార్ గా ప్రూవ్ చేసుకున్నారని కొనియాడుతున్నారు.

## మరోసారి సంక్రాంతికి టార్గెట్ చేస్తున్న వెంకీ?

ఈ ఏడాది సంక్రాంతికి వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సూపర్ హిట్ అందుకుని మళ్లీ ఫామ్ లోకి వచ్చిన సంగతి తెలిసిందే. టాలీవుడ్ సెన్సిబుల్ హీరో ఎవరంటే అందరూ ముందుగా చెప్పే పేరు సీనియర్ హీరో వెంకటేష్‌దే. వెంకటేష్ రియల్ లైఫ్ లో చాలా సింపుల్ గా ఉంటారు. ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా అసలు హీరోలానే ప్రవర్తించకుండా ఎంతో కూల్ గా ఉండే వెంకీకి అందరూ ఫ్యాన్సే. ఆయనకు యాంటీ ఫ్యాన్స్ అసలు ఉండరు. ఈ ఏడాది సంక్రాంతికి వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సూపర్ హిట్ అందుకుని మళ్లీ ఫామ్ లోకి వచ్చిన సంగతి తెలిసిందే. అంతేకాదు, ఆ సినిమాతో ఏకంగా రీజనల్ ఇండస్ట్రీ హిట్ ను కూడా వెంకీ తన అకౌంట్ లో వేసుకున్నాడు. దీంతో వెంకటేష్ తన తర్వాతి సినిమాను ఎవరితో చేయనున్నాడని అందరిలో ఆసక్తి పెరిగింది. ఈ నేపథ్యంలో విక్టరీ వెంకటేష్ తన తర్వాతి సినిమాను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో చేయనున్నాడని తెలుస్తోంది. ఆల్రెడీ దానికి సంబంధించిన వర్క్స్ జరుగుతున్నాయని అంటున్నారు. ఇదిలా ఉంటే త్రివిక్రమ్- వెంకీ కాంబినేషన్ లో రానున్న సినిమా గురించి ప్రస్తుతం ఓ ఇంట్రెస్టింగ్ విషయం తెలుస్తోంది. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సంక్రాంతికి వచ్చి కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్ అందుకున్న వెంకీ, తర్వాతి సినిమాను కూడా సంక్రాంతికే రిలీజ్ చేయాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. మంచి సీజన్ ను ఎట్టి పరిస్థితుల్లో వదులుకోకూడదని, ఎలాగైనా తర్వాతి సినిమాను కూడా సంక్రాంతికే రిలీజ్ చేయాలని వెంకీ డిసైడయ్యాడట. ఆల్రెడీ వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్ లో నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి లాంటి క్లాసిక్ సినిమాలొచ్చాయి. ఆ సినిమాలకు సపరేట్ ఫ్యాన్స్ బేస్ కూడా ఉంది. అయితే ఆ సినిమాలకు త్రివిక్రమ్ వర్క్ చేసింది డైరెక్టర్ గా కాదు. రైటర్ గా. త్రివిక్రమ్ డైరెక్టర్ అయినప్పటి నుంచి వెంకటేష్ తో వర్క్ చేసింది లేదు. ఇన్నేళ్లకు వీరి కలయికలో సినిమా రానుండటంతో ఇప్పటికే ఈ మూవీపై మంచి అంచనాలున్నాయి. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది.



## బుజ్జి కన్నా అంటూ బుట్టలో వేస్తున్నారా?

'లవ్ టుడే'తో టాలీవుడ్ కి పరిచయమైన యంగ్ బ్యూటీ ఇవానా గురించి చెప్పాల్సిన పనిలేదు. తొలి సినిమాతోనే అమ్మడు యువత అటెన్షన్ డ్రా చేసింది. యూత్ ఫుల్ లవ్ స్టోరీ తో కుర్ర కారులో క్రేజీ బ్యూటీగా మారిపోయింది. వైవిధ్యమైన హావభావాలతో ప్రేక్షకులకు దగ్గరైంది. తాజాగా అమ్మడు 'సింగిల్' అనే సినిమాతో తెలుగులోనూ లాంచ్ అవుతుంది. ఇందులో శ్రీవిష్ణుకు జోడీగా నటించింది. తొలి సినిమానే ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ లో అవకాశం రావడంపై సంతోషం వ్యక్తం చేసింది. అలాగే తెలుగు కుర్రాళ్లు తనని ఎలా పిలుస్తారో కూడా గుర్తు చేసుకుంది. 'హైదరాబాద్ కి ఎప్పుడొచ్చినా ఇక్కడ ఆడియన్స్ అంతా బుజ్జి, కన్నా అంటూ పిలుస్తున్నారు. బహుశా లవ్ టుడే లో నేను పోషించిన పాత్ర ప్రభావం అనుకుంటా. అలా పిలవడం నాకెంతో సంతోషాన్నిస్తుంది. తొలి సినిమాతోనే నన్ను గుర్తు పెట్టుకుని అలా పిలిచారంటే నన్నెంత అభిమానిస్తున్నారు? అన్నది అర్దమవుతుంది. 'సింగిల్' సెట్ లో వీలైనంత వరకూ తెలుగులోనే మాట్లాడటానికి ప్రయత్నించా. భాష పూర్తిగా నేర్చుకోవాలి. తెలుగు చాలా అందమైన భాష' అంటోంది. నటిగా ఇవానా కెరీర్ మాలీవుడ్ లో మొదలైంది. 'మాస్టర్స్' సినిమాతో నటిగా ప్రయాణం మొదలు పెట్టింది. అటుపై మాలీవుడ్ లో రెండు మూడు సినిమాలు చేసి సక్సెస్ లు అందుకుంది. అనంతరం అమ్మడు కోలీవుడ్ కి ప్రమోట్ అయింది. కోలీవుడ్ లో రెండు సినిమాల తర్వాత 'లవ్ టుడే'లో నటించింది. ఈ సినిమా మంచి విజయంసాధించ డంతో తమిళ్ తో పాటు తెలుగులోనూ గుర్తింపు దక్కింది. ఆ మధ్య రిలీజ్ అయిన 'డ్రాగన్' లోనూ గెస్ట్ రోల్ పోషించింది. కనిపించింది కొన్ని నిమిషాలైనా ఇవానా రాకతో థియేటర్లు ఒక్కసారిగా మోతెక్కాయి. 'లవ్ టుడే' కాంబినేషన్ మళ్లీ స్క్రీన్ పై కనిపించడంతోనే ఆ రేంజ్ లో రెస్పాన్స్ వచ్చింది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**